AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.



యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 230 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 30 ఆగష్టు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## :తెలుగు వారికి 'తెలుగు భాషా దినోత్సవ' శుభాకాంక్షలు



## మంకీపాక్స్ టెస్ట్ కిట్ ఆవిష్కరించిన సీఎంచంద్రబాబు

ఇది 'మేక్ ఇన్ ఏపీ' ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటుతుంది

అమరావతి (అఖండ భూమి)



## ఆగస్టు 31నే పెన్షన్ల పంపిణీ



అమరావతి (అఖండ భూమి)
ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటో తేదీన ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో పెన్షన్ల పంపిణీ పై చంద్రబాబు సర్కార్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెల 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు ఆగస్టు 31న (శనివారం) అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ 1న ఆదివారం కావడం, ఆరోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 31 పెన్షన్లు తీసుకోని వారికి సెప్టెంబర్ 2న ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. కావున ఏపీ ప్రభుత్వం పలు కీలక హామీలపై కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

# భూ అక్రమాల వివరాల ప్రకటన'..'త్వరలో మంత్రి లోకేష్ సెన్సేషనల్ కామెంట్స్!



అమరావతి (అఖండ భూమి)
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా భూ అక్రమాలు జరిగాయని మంత్రి లోకేష్ అన్నారు. తాజాగా మంత్రి లోకేష్ మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.
టీడీపీ కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు హామీలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు అని అన్నారు. అయితే రాష్ట్రం గత ప్రభుత్వ పాలన వల్ల చాలా నష్టపోయింది అని మంత్రి లోకేష్ విమర్శించారు. భూ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.

## ముంబయి నటికి వేధింపుల కేసు.. ఉన్నతస్థాయి దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశాలు

### నటి కాదంబరి జెత్వానీకి వైసీపీ నేత టార్చర్ వ్యవహారంపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి: (అఖండ భూమి)
ముంబై హీరోయిన్ కాదంబరి జెత్వానీకి వైసీపీ టార్చర్ వ్యవహారంలో కీలక అప్‌డేట్ వచ్చింది. ఆమె ఈ రోజు రాత్రికి ముంబై నుంచి హైదరాబాద్‌కు రానున్నారు. రాత్రి 8.30 గంటలకు ముంబైలో బయలుదేరి రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. అక్కడి నుంచి ఏపీ పోలీసులు రక్షణతో ఆమెను విజయవాడకు తీసుకొచ్చే



# రాజ్యసభ పదవికి, వైసీపీకి రాజీనామా చేసిన ఎంపీలు..

### రాజ్యసభ పదవికి, వైసీపీకి మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావులు రాజీనామా

### చంద్రబాబు మా బాస్: బీద మస్తాన్ రావు

ఢిల్లీ: (అఖండ భూమి)
రాజ్యసభ పదవికి, వైసీపీకి మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావులు రాజీనామా చేశారు. పార్లమెంట్‌లో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా పత్రాలను ఇరువురూ అందజేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వైసీపీకి సైతం రాజీనామా చేశారు. ఇద్దరు ఎంపీల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మోపిదేవి కుడి భుజంలా వ్యవహస్తే.. బీద మస్తాన్ రావుపార్టీలో



# నేతన్నలకు చేయూత పథకం

## రూ.90 కోట్లు విడుదల



తెలంగాణ (అఖండ భూమి)
రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్నకు చేయూత పథకం కింద రూ.90 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నేతన్న అభ్యున్నతిని పట్టించుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా చేతన్న చేయూత పథకం కింద బకాయి పెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలాంటి బకాయిలు లేకుండా నిధులు విడుదల చేశామని అన్నారు. చేనేత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసింది గోరంత.. చెప్పుకున్నది గోరంత అని ఎద్దేవ చేశారు. నేత కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## గణేష్ ఉత్సవాలపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

హైదరాబాద్ (అఖండ భూమి)
సెప్టెంబర్ 7 నుండి మొదలవనున్న గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ గణేష్ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరుందని, ఉత్సవాల్లో పాల్గొనే నగర పౌరులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గత ఏడాది హుస్సేన్ సాగర్లో విగ్రహాలను నిమజ్జనం చేయరాదంటూ హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేయగా.. అదే విధానాన్ని ఈ ఏడాదీ కొనసాగించాలని అన్నారు. మొత్తం నగరాన్ని కొన్ని ప్రధాన భాగాలుగా విడదీసి, ఆయా ప్రాంతాల్లో మాత్రమే విగ్రహ నిమజ్జనాలకు ఏర్పాట్లు చేయాలని తెలియ జేశారు. ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా అదనపు పోలీసులతో రక్షణ ఏర్పాట్లు చేయాలని డీజీపీకి సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, దామోదర రాజనర్సింహలతో పాటు.. సీఎస్ శాంతికుమారి, డీజీపీ, జీహెచ్ఎంసీ మేయర్, గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు పాల్గొన్నారు

## కార్మికులకు భారీ బీమా పథకం ప్రకటించిన సీఎం చంద్రబాబు

అమరావతి (అఖండ భూమి) 2
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కార్మిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు కార్మికుల హక్కులను రక్షిస్తూ, వారి సంక్షేమం కోసం పని చేయాలని అన్నారు. పరిశ్రమల యాజమానులతో కలిసి

### ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా

# వన మహోత్సవం

### సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవణ్ కళ్యాణ్ నరసరావుపేట పర్యటనకు భారీగా ఏర్పాట్లు

అమరావతి (అఖండ భూమి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30 వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు



# భూ అక్రమాల

## వివరాల ప్రకటన'..'త్వరలో మంత్రి లోకేష్ సెన్సేషనల్ కామెంట్స్!

ఎక్కడ ఎన్ని ఎకరాల అక్రమాలు జరిగాయో త్వరలో వెల్లడిస్తామన్నారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాయని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పారిశ్రామిక వేత్తలు మళ్లీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం అని మీడియాతో వ్యాఖ్యానించారు.

## :తెలుగు వారికి 'తెలుగు భాషా దినోత్సవ' శుభాకాంక్షలు

ఢిల్లీ **(అఖండ భూమి)**
తెలుగు భాష మాధుర్యం గురించి ఎంత చెప్పిన తక్కువే. తేనే కన్నా తీయనైనది మన తెలుగు భాష. అయితే నేడు(ఆగస్ట్ 29) తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు, తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోడీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ క్రమంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ..తెలుగు చాలా గొప్ప భాష అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుకు మంచి స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలుగును మరింత ప్రాచుర్యం లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. వాడుక భాషోద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నేడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం మన అందరికీ తెలిసిందే. మనం ప్రతి యేటా ఆగస్టు 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటాము. తెలుగు తీయదనాన్ని సామాన్యులకు చేరువ చేసేందుకు గిడుగు రామమూర్తి గారు ఎనలేని కృషి చేశారు.

## మంకీపాక్స్ టెస్ట్ కిట్ ఆవిష్కరించిన సీఎంచంద్రబాబు

ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న వ్యాధి మంకీపాక్స్. అన్ని దేశాలు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో భారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. ఈ వ్యాధికి ప్రత్యేక వైద్యం, మందులు అంటూ ఏదీ లేకపోయినా రాష్ట్రాలు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మంకీపాక్స్ నిర్ధారణకు ఏపీ మెడ్ టెక్ జోన్ అభివృద్ధి చేసిన ఆర్టీపీసీఆర్ టెస్ట్ కిట్ ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ కిట్ తయారు చేసిన కంపెనీని అభినందించిన సీఎం.. ఇది 'మేక్ ఇన్ ఏపీ' ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటుతుందన్నారు.

## రాజ్యసభ పదవికి, వైసీపీకి రాజీనామా చేసిన ఎంపీలు..

కీలక వ్యవహరించారు. ఇప్పుడు వీరిద్దరూ పార్టీకి రాజీనామా చేయడంతో కేడర్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. నేతలే తమ దారి తాము చూసుకుంటుంటే తమ పరిస్థితేంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఇద్దరూ అటు పదవికి, ఇటు పార్టీకి ఏకకాలంలో రాజీనామా చేశారు. ఈమోపిదేవి, బీద మస్తాన్ రావులు నిన్న రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. నేటి మధ్యాహ్నం 12:30 గంటలకు రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్‌కు అందజేశారు.

రాజీనామాను సమర్పించడానికి ముందు మోపిదేవి ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. వైసీపీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు.ఏ సందర్భంలో వైసీపీకి రాజీనామా చేస్తున్నాను ఏమిటనేది వైసీపీ నేతలే ఆలోచించాలన్నారు. తాను తీసుకున్న నిర్ణయం సరైనదో కాదో వైసీపీ వాళ్లే చెబుతారని అన్నారు. చిల్లరగా మాట్లాడే మనస్తత్వం తనది కాదని.. రాజ్యసభ పదవిపై తాను మొదటి నుంచి ఇంట్రెస్ట్ గా లేనన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయకత్వంలో టీడీపీలో చేరుతానని మోపిదేవి వెంకట రమణ ప్రకటించారు. రాజకీయ వ్యవస్థను.. రాష్ట్ర పరిపాలన గాడిలో పెట్టాలని చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు కూడా తనతో చర్చించారని మోపిదేవి వెల్లడించారు.

రాజీనామా చేసిన తర్వాత నియోజకవర్గం వెళ్లి కార్యకర్తలతో సమావేశం అవుతానని మోపిదేవి వెంకటరమణ తెలిపారు. రాజీనామా చేసిన తర్వాత తాను ఖాళీగా ఉండాలని అనుకోవడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. పార్టీ మారుతున్న తనపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. గతంలో తనకు ఎలాంటి ఇబ్బందులు కలగజేసారో అందరికీ తెలుసని మోపిదేవి తెలిపారు. మొత్తానికి మోపిదేవి, బీద మస్తాన్ రావులు ముందుగా చెప్పినట్టుగానే రాజీనామా చేశారు. అయితే వీరి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నారని సమాచారం. వారిలో అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, ఆర్.కృష్ణయ్య పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరంతా వైసీపీని వీడి టీడీపీ, బీజేపీ, జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని టాక్.

చంద్రబాబు మా బాస్: బీద మస్తాన్ రావు

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం బీద మస్తాన్ మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరుడు బీద రవిచంద్ర కూడా టీడీపీలోనే ఉన్నాడన్నారు. మోపిదేవి వెంకటరమణ కిందిస్థాయి నుంచి వచ్చారన్నారు. చైర్మన్ ఫార్మాట్లోనే రాజీనామా చేశానన్నారు. రాబోయే రాజకీయ భవిష్యత్తుపై కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. చంద్రబాబు నాయుడు కలిశారని బీద మస్తాన్ రావును అడగ్గా... గతంలో చంద్రబాబు నాయుడు మా బాస్ అని సమాధానమిచ్చారు. వ్యక్తిగత కారణాల వల్ల స్వచ్ఛందంగా రాజీనామా చేశానని బీద మస్తాన్ రావు తెలిపారు.

### ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా

# వన మహోత్సవం

డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పండుగ వాతావరణంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ సంస్థలు అధికారులు పాల్గోనాలని పవన్ కళ్యాణ్ కోరారు. అలాగే కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా..రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించవచ్చుని.. 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇచ్చిందని.. తొలివిడతలో రూ.15.4 కోట్లు వచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కాగా డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికారులు ఈ నెల 30న జరిగే వన మహోత్సవ కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లను చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవణ్ కళ్యాణ్ నరసరావుపేట పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నరసరావుపేట మండలంలోని కాకాని వద్ద ఉన్న జేఎన్టీయూ కళాశాల ప్రాంగణంలో 30న జరగనున్న వనమహోత్సవంలో చంద్రబాబు, పవన్ పాల్గొనున్నారు. శుక్రవారం ఉదయం 10.10 గంటలకు ఉండవల్లి నుంచి హెలిక్యాప్టర్‌లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బయలుదేరుతారు. 10.30 గంటలకు జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు వస్తారు. 10.45 గంటలకు వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటుతారు. అనంతరం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 12.45 గంటలకు బహిరంగ సభ ముగుస్తుంది. 12.50 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకొని ఉండవల్లి బయలుదేరి వెళ్తారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఆరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ పర్యవేక్షించారు. బహిరంగ సభ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

## ముంబయి నటికి వేధింపుల కేసు.. ఉన్నతస్థాయి దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశాలు

అవకాశం ఉంది. వైసీపీ టార్చర్ వ్యవహారానికి సంబంధించి కాదంబరి జెత్వానీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయాలని విజయవాడ పోలీసులు భావిస్తున్నారు. అందుకే ఆమెను తీసుకొస్తున్నారు.

హైదరాబాద్‌కు తీసుకొచ్చి అక్కడి నుంచి నేరుగా జెత్వానీతో మాట్లాడిన అనంతరం విజయవాడకు తీసుకు వచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. జెత్వానీ న్యాయవాదులు, ఆమె కుటుంబ సభ్యులతో విజయవాడ నగర పోలీసు కమీషనర్ మాట్లాడుతున్నారు. దర్యాప్తు అధికారిగా ఉన్న డాక్టర్ స్రవంతి రాయ్‌తో కూడా జెత్వానీ ఫోన్‌లో మాట్లాడారు. కేసు వివరాలను, సాక్ష్యాలను, అప్పట్లో చేసిన చిత్ర హింసలకు సంబంధించిన వివరాలను తమకు వివరించాలని స్రవంతి రాయ్ కోరారు.

సీపీ రాజశేఖర్ బాబు కీలక వ్యాఖ్యలు

నటి కాదంబరి జెత్వానీకి వైసీపీ టార్చర్ వ్యవహారంపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నటి జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారుల పాత్ర ఉందంటూ కథనాలు వస్తున్నాయని, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. డీజీపీ ఈ కేసు వివరాలపై ఆరా తీశారని పేర్కొన్నారు.

"స్రవంతి రాయ్ అనే అధికారిని విచారణ కోసం నియమించాం. బాధితురాలితో మాట్లాడి పూర్తి వివరాలు తీసుకుంటాం. చీటింగ్ కేసులో నటితో పాటు కుటుంబం మొత్తాన్ని ఎందుకు అరెస్టు చేశారో ఆరా తీస్తాం. ఆ రోజు ఎవరెవరి పాత్ర ఎంతవరకు ఉందో దర్యాప్తులో తేలుతుంది. నాలుగైదు రోజుల్లో ఈ విచారణ పూర్తవుతుంది. మొత్తం ఈ కేసులో అన్ని కోణాల్లో సాంకేతికతతో ఆధారాలు సేకరిస్తాం. నివేదిక రూపంలో డీజీపీకి అందచేస్తాం. ఐపీఎస్‌ల పాత్ర ఉన్నట్లు తేలితే డీజీపీ చర్యలు తీసుకుంటారు" అని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

## 'దిశ' పోలీస్ స్టేషన్ ఇకపై మహిళా పోలీస్ స్టేషన్లగా

అమరావతి **(అఖండ భూమి)**
మహిళల రక్షణ కోసం గత ప్రభుత్వం ఏపీలో దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ పోలీస్ స్టేషన్ల విషయంలో కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 'దిశ' పోలీస్ స్టేషన్ల




పేరు మార్చింది. ఇకపై మహిళా పోలీస్ స్టేషన్లగా పిలవాలని స్త్రీ శిశు సంక్షేమ సంఘం సూచించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

కాగా గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా 'దిశ' చట్టాన్ని తీసుకొచ్చింది.. మహిళల రక్షణకు రాష్ట్రవ్యాప్తంగా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. మహిళల సమస్యలు, ఫిర్యాదులపై దిశ పోలీస్ స్టేషన్ల ద్వారా సత్వరమే పరిష్కారం చూపుతామని అప్పటి ప్రభుత్వం తెలిపింది. అయితే గత ఐదేళ్లలో మహిళలపై అరాచకాలు విపరీతంగా పెరిగిపోయాయి. వైసీపీ నాయకులే చాలా కేసుల్లో నిందితులుగా ఉండటం, విచారణలో అలసత్వం వహించడంతో దిశ చట్టంపై విమర్శలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వస్తే పోలీస్ శాఖనుసైతం ప్రక్షాళన చేస్తామని అప్పటి టీడీపీ నేతలు ఎన్నికల సమయంలో ప్రచారం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన సాగుతుండటంతో దిశ పోలీస్ స్టేషన్ల పేరును మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

## పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ సర్‌ప్రైజ్ గిఫ్ట్

పిఠాపురం: **(అఖండ భూమి)**
పిఠాపురం పాదగయలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో మహిళలకు



పూజా సామాగ్రి, చీరలు పంపిణీ చేయనున్నారు. 12 వేల మంది మహిళలకు శుక్రవారం చీరలు, వ్రత పూజ సామాగ్రి పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జనసైనికులు, వీర మహిళలు తగు ఏర్పాటు చేయాలని, పూజకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జనసేనాని అదేశాలు జారీ చేశారు.

## కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేష్.. కారణం ఏంటంటే?

విశాఖ **(అఖండ భూమి)**
: ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోర్టుకు హాజరయ్యారు. "చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి" పేరుతో ఓ వార్తా పత్రిలో వచ్చిన కథనంపై ఆయన ఫైట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం విశాఖలోని 12వ అదనపు జిల్లా కోర్టుకు లోకేష్ హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం లోకేష్ విశాఖలోనే పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి కొలువుదీరిన తర్వాత మొదటిసారి లోకేష్ వైజాగ్ రావడంతో అభిమానులు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. అయితే ఇంతకుముందే ఈ కథనంపై వివరణ ఇవ్వాలని మీడియా ఛానల్‌కు లోకేష్ నోటీసులు పంపించారు. దీనిపై సదరు సంస్థ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో లోకేష్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు.

# వైపాలెం ఎస్సై పి చౌడయ్యను కలిసిన ముస్లిం యూత్ సొసైటీ

యర్రగొండపాలెం **(అఖండ భూమి)** యర్రగొండపాలెంలోని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి చౌడయ్యను యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ వారు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో




పూలమాలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలను కోరారు. అలాగే ఈనెల 29 తేదీన ముస్లిం యూత్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరు కూడా భాగ్యస్వాములు కావాలని కోరారు.యూత్ సొసైటీ అధ్యక్ సొసైటీ సభ్యులు సయ్యద్ అల్లా మాలిక్, షేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# సోంపురం జడ్పీ హై స్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు,



వేపాడ,**(అఖండ భూమి)**
మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులు వి.జగన్నాధం ఆధ్వర్యంలో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే పీ.డీ ఎస్.గోవిందరావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు వైభవం నిర్వహించారు.ముందుగా గిడుగు రామమూర్తి,ద్యాన్ చంద్ చిత్ర పఠాలకు ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు సారద్యం లో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భువన విజయం అనే నాటకాన్ని విద్యార్థులతో ప్రదర్శింపజేశారు.విద్యార్థులతో టి.ఎల్.ఎం తయారు చేయించారు.అదే విదంగా విద్యార్థులు డిడుగు రామ మూర్తి వేషదారణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదే విదంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించి,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యత, విలువలను, తెలుగు భాష కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బల్లంకి ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

## ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు.



వేపాడ,**(అఖండ భూమి)**
మండల విద్యుత్ ఉపకేంద్రంలో బల్లంకి ఫీడర్ 11కే.వి మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సురేష్ బాబు తెలిపారు.ఈ విషయాన్ని బల్లంకి ఫీడర్ పరిధిలోగల బానాది ,ఎం సింగవరం , కేఆర్ పేట ఏ కె జె పాలెం , కుమ్మపల్లి , నర్సంపేట, ఎన్ కె ఆర్ పురం , భర్తవానిపాలెం , బక్కు నాయుడుపేట, రాయుడు పేట, చిన గుడిపాల, నల్లబిల్లి, సంజీవ మెట్ట తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రేమ్ కుమార్ ని సన్మానించన కొణతాల రామకృష్ణ

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్గా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఎస్. రాయవరం మండలం , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినగుమ్ములూరు వ్యాయామ ఉపాధ్యాయులు సత్యాడ ప్రేమ్ కుమార్ ని ఎంపిక చేశారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



మరియు గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ పి డి ప్రేమ్ కుమార్ ని సన్మానించి సత్కరించారు. ప్రేమ్ కుమార్ కి అవార్డు రావడం పట్ల ఎస్ రాయవరం మండలం పిఆర్టియు అధ్యక్షులు భద్ర రావు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోఆర్డినేటర్ సత్యనారాయణ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రేమ్ కుమార్ మరిన్ని అవార్డులు పొందాలని, పి ఆర్ టి యు ఎల్లప్పుడూ వ్యాయామ ఉపాధ్యాయుల సంక్షేమం మరియు సమస్యలపై దృష్టి సారిస్తుందని మరొకసారి తెలియజేశారు.

# మన్యంలో నామినేటెడ్ పదవులపై అయోమయ పరిస్థితి!

# ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి నాయకులతో చర్చించి నామినేటెడ్ పదవులు 25 రోజుల్లో నియమకాలు చేపడతామని ప్రకటించడంతో మన్యం నాయకుల్లో టెన్షన్ మొదలయ్యింది. తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ మూడు పార్టీల నాయకులు ఎవరికి తోచిన విధంగా వారు ప్రయత్నాలు సాగిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పదవి జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఇన్చార్జి డాక్టర్ వంపురీరు గంగులయ్యకు కేటాయించారని, అదేవిధంగా ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి తరఫున టికెట్ తగ్గించుకొని మారిన పరిణామాలు తో టికెట్ కోల్పోయిన కిల్లు వెంకట రమేష్ నాయుడుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నుండి స్పష్టమైన హామీ లభించిందని మన్యంలో దావణములా ప్రచారం సాగుతుంది. అదేవిధంగా గతంలో జిసిసి చైర్మన్ గా పనిచేసిన కొయ్యూరు మండలానికి చెందిన ఎంవీవీ ప్రసాద్ అసెంబ్లీ టికెట్ పై తీవ్ర ప్రయత్నాలు చేసిన చివరకు టికెట్టు దక్కకపోవడంతో నామినేటెడ్ పదవిపై గంపెడ ఆశలతో ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నిన్ను కూడా టికెట్ ఆశించి భంగపడిన పాడేరు నియోజకవర్గం కన్వీనర్ కూడా కృష్ణారావు కూడా నామినేటెడ్ పదవి ఆశలు పెట్టుకున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఐక్యత లేకపోవడం కారణంగానే గత ఎన్నికల్లో ఓటమి జరిగిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే పరిస్థితి నామినేటెడ్ పదవుల పై కూడా ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు నామినేటెడ్ పదవులపై ఎవరు పందాలోవారు ప్రయత్నాలు చేసుకుంటూ ఎదుటి వ్యక్తులపై చెడు ప్రభావం పడేవిధంగా ప్రచారాలు చేయించడంతో నామినేటెడ్ పదవులు వచ్చేంతవరకు ఎవరికి వస్తాయో పూర్తిగా నమ్మే పరిస్థితి పార్టీ కార్యకర్తల్లో నాయకుల్లో లేకుండా పోయింది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పాడేరు నియోజకవర్గం పై తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఒకే తాటి పైకి నాయకులందరినీ తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు

# తగ్గిపోతున్న తెలుగు భాష ప్రాభవం

## పెరిగిపోతున్న ఆంగ్లభాష ఆధిపత్యం
## ఆయా భాషలను ఉటంకిస్తూ ప్రేమా మాస్టారు వేసిన కార్టూన్లు
## వ్యావహారిక భాషోద్యమ కారుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా






వేపాడ **(అఖండ భూమి)**
దేశ భాషలందు తెలుగు లెస్స. ఇది అందరికీ తెలిసిన విషయమే. పాశ్చాత్య పోకడల ప్రభావం










ఎక్కువై కాల క్రమంలో తెలుగు భాష ప్రాభవం రాను రాను తగ్గుతూ వస్తోంది. తెలుగు భాష ప్రాభవం తగ్గిపోతున్న క్రమంలో ఆంగ్ల భాష ఆధిపత్యం దిన దిన ప్రవర్ధమానమవుతూ భావితరాలు తెలుగుభాషను మరిచిపోయే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం తెలుగు భాషకు పట్టిన తెగులును, ఆంగ్ల భాషకు గల ఆధిపత్యానికి అద్దం పడుతూ ప్రముఖ కార్టూనిస్ట్, ప్రేమా రామ చంద్రరావు మాస్టారు గీసిన కార్టూన్లు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మొదటి కార్టూన్ దేశ భాషలందు తెలుగు లెస్స అని స్పష్టం చేస్తుండగా ఆంగ్లం దూసుకుపోతున్న తరుణంలో తెలుగుకు తెగులు పట్టినట్లు, మూడో కార్టూన్ లో తీయ తేనియ తెలుగుకు పురుగులు పట్టినట్లుగా, నాలుగో కార్టూన్ కుండలో వేసిన తెలుగు నీరు స్థాయి తగ్గడం ఆంగ్ల ప్రభావం పెరగడం మనం చూడవచ్చు. వ్యావహారిక భాషోద్యమ కారుడు గిడుగు రామ్మూర్తి జయంతిని (ఆగష్టు 29)పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం గురువారం జరిగిన సందర్భంగా తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావాలని కార్టూనిస్ట్ ప్రేమా రామ చంద్రరావు మాస్టారు చేసిన ప్రయత్నాన్ని అందరూ అభినందించాల్సిందే.

# "కౌమార స్నేహితుల ఆరోగ్య దినోత్సవం".

యస్ రాయవరం**(అఖండ భూమి)**
మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం .ఎస్. వి. కె.బాలాజీ ఆదేశాలు మేరకు కౌమార స్నేహితుల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులకు వివాహ వయస్సు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండాలని అలాగే మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండాలని అప్పుడు మాత్రమే వివాహం చేసుకోవాలని లేక పోతే చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని దీని అమ్మాయి తో పాటు వాళ్ళ తల్లిదండ్రులు, అబ్బాయితో పాటు వాళ్ళ తల్లిదండ్రులు శిక్షింప బడతారని కావున ప్రతి ఒక్కరు వివాహ వయస్సు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ మరియు డాక్టర్ ఎన్ వాసంతి సంయుక్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీరితో పాటు ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు,హెల్త్ సూపర్వైజర్ ఎస్ ఎస్ వి ప్రకాష్ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ .పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వై.అనుష, ఎల్ వీణ వాహిని,దాసరి రామ లక్ష్మీ హెల్త్ సెక్రటరీ లు , పి నూకరత్నం, పి.శ్రీరాములు, జి.బేబీ , ఎం.రాజేశ్వరి, కె.విజయ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వివాహ వయస్సు కంటే ముందుగా వివాహం చేసుకుంటే ముఖ్యంగా అమ్మాయిలు అనారోగ్యం బారిన పడి మాతృ ,శిశు మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు వుంటాయని కావున అమ్మాయిలు , అబ్బాయిలు వివాహ వయస్సు వచ్చాక పెళ్లి చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లింగరాజుపాలెం బాలికల హాస్టల్ విద్యార్థులకు మరియు ఎస్ .రాయవరం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కు "కౌమార స్నేహితుల ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా "నిర్ణీత వయసుకే పెళ్లి" అనే ఉద్దేశ్యం తో తక్కువ వయసులో పెళ్లి వలన సంభవించే నష్టాలు ముఖ్యంగా అమ్మాయిలు గర్భం దాల్చడం తదుపరి సరియైన ఆహార నియమాలు పాటించక పోవటం , అవగాహన లోపం వలన తరుచుగా డాక్టర్ వద్దకు తనిఖీలకు వెళ్లకపోవడం వలన గర్భ విచ్ఛిత్తి (అబార్షన్) జరగటం ,అలాగే పిల్లలను ఏవిధంగా పెంచాలి వారికి వ్యాధి నిరోధక టీకాలు ఏ సమయానికి వేయించాలి అనే అంశాలు పై అవగాహన లేకపోవటం వలన చాలా సందర్భాల్లో తల్లి ,బిడ్డకు కూడా ప్రాణాపాయం సంవించటం జరుగుతుందని కావున మీరు మీ తల్లి దండ్రులకు అవగాహన కల్పించండని తద్వారా తక్కువ వయసులో చేసే వివాహాలుకు అడ్డుకట్ట వేయగలమని విద్యార్థులకు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ అవగాహన కల్పించారు.

# పుల్లలచెరువు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏం జరిగింది.

పుల్లలచెరువు **(అఖండ భూమి)**
ఒక బాలికకు ఏమైందో తెలియదు కానీ మాత్రలు మింగి ప్రాణాపాయం జరిగింది. పాఠశాలలోనే సిబ్బంది అందరూ విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు.
మెరుగైన వైద్యం నిమిత్తము ఆ బాలికను ఎర్రగొండపాలెం లోని వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు.

# మేజర్ ధ్యాన్ చంద్ హాకీ మాంత్రికుడు జన్మదినం వేడుకలు



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
త్రిపురాంతకం మండలం దుపాడు గ్రామంలో మేజర్ ధ్యాన్ చంద్ హాకీ మాంత్రికుడు జన్మదినం వేడుకలు పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని దూపాడు గ్రామంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లిగ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష లి చేతుల మీదగా,కబడి, వాలిబల్, బాల్ బ్యాట్మెంటన్, మరియు కోకో లాంటి క్రీడలను ప్రారంభించడం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమ%శీ%లో స్కూల్ పిడి శ్రీదేవి , స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్.కె మాలిక్ భాషా , సచివాలయం సెక్రటరీ శ్రీనివాసరావు , వెల్ఫర్ ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లు గారు, స్కూల్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన



## రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై అశోక్

ఆలమూరు**(అఖండ భూమి)**
మండల కేంద్రం ఆలమూరు బొబ్బా జయశ్రీ గర్ల్స్ హైస్కూల్ నందు గురువారం రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై అశోక్ బాలికలకు గుడ్ టచ్ బాడ్ టచ్, సైబర్ క్రైమ్ ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ఆలమూరు మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం



ఆలమూరు**(అఖండ భూమి)**
ఆలమూరు సబ్ స్టేషన్ 33/11కే వి శుక్రవారం 30-8-24 సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ వర్కు మరియు ట్రీ కట్టింగ్ చేయును కావున సబ్ స్టేషన్ పరిధి గ్రామంలో "ఆలమూరు,ఏ కొత్తూరు, చింతలూరు, సూర్యారావుపేట. పెదపల్ల, సంధిపూడి, పినపళ్ళ, గుమ్మిలేరు , మోదుకూరు, నర్సిపూడి, నవాబు పేట గ్రామాలకు విద్యుత్ కి అంతరాయం కలుగును సమయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము పత్రికా ప్రకటనలు ఈ ఈ . వై విజయ్ నంద తెలియజేయడం జరిగినది ప్రజలందరూ సహకరించాలని కోరుచున్నాము

# సార్ఫ్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
ఎర్రగొండపాలెం మండలం కొలుకుల హైస్కూల్ నందు గురువారం సార్డ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా కొలుకుల సబ్ సెంటర్ ఎం ఎల్ హెచ్ పి జాస్మిన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు తక్కువగా ఉన్న వారు ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకోకూడదని అలా చేసుకోవడం వల్ల మీ జీవితంలో మీరు చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా డెలివరీ సమయంలో ప్రాణానికి కూడా హాని ఉండవచ్చు అని అలాగే గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ గురించి కూడా తెలియజేశారు ఈ విషయాల గురించి ప్రతి ఒక్క విద్యార్థిని ముఖ్యంగా ఆడపిల్లలు గుర్తుంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సార్డ్స్ సంస్థ పీఎం మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా ముఖ్యంగా ఆడపిల్లలు ఇంట్లో మ్యారేజ్ చేయాలని తెలిసిన వెంటనే ముందుగా మేము చదువుకోవాలి అనే నినాదాన్ని గట్టిగా ఇంట్లో వాళ్లకు చెప్పాలని తెలియజేశారు అలాగే సమస్యలు ఎన్ని ఉన్నా కూడా చదువుకోవడం వల్ల జీవితంలో మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని తెలియజేశారు ఇలా మీరందరూ కూడా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలలో ప్రతి ఒక్క మహిళలు ఎదగాలని ఈ సమావేశం వేదికగా తెలియజేశారు. అలాగే స్కూలు హెచ్ఎం కూడా ప్రతి ఒక్క పిల్లవానికి నైతికత విలువలతో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ప్రతి ఒక్కరు సమస్య కచ్చితంగా తెలియజేయాలని కుటుంబంలో ఎన్నో సమస్యలు ఎదురవుతూ ఉంటాయని వాటిని మీరందరూ సమర్థవంతంగా ఎదుర్కోవాలని బాలు నాయక్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం బాలు నాయక్ టీచర్స్ ఎం ఎల్ హెచ్ పి జాస్మిన్ మరియు ఏఎన్ఎం వెంకటరమణ ఆశ వర్కర్లు అలాగే సార్ సంస్థ సిబ్బంది పీఎం మహాలక్ష్మి ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్ అలాగే యేసేబు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు.

ఆలమూరు**(అఖండ భూమి)**
:కొడుకు వారసుడు అవుతాడు.. అందుకే అంతిమ సంస్కారాలను కూడా కొడుకే చేస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి...కొడుకులుంటే కొడుకే చేస్తాడు...లేనివారి పరిస్థితి ఏంటనేది ఎప్పుడు ఆలోచించలేదు.. అలాంటివి కూతుర్లు చెయ్యరు అని కొందరు అంటున్నారు.. వాటన్నిటిని పక్కన పెట్టి ఓ కూతురు తన తండ్రికి అంతిమసంస్కారాలను జరిపించింది..కన్న తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో చోటు చేసుకుంది. పెనికేరు గ్రామానికి చెందిన ఉప్పర్ల వీరరాఘవులుకి నలుగురు సంతానం ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె మేక వీరలక్ష్మి, చిన్న కుమార్తె అల్లూరి రామలక్ష్మి...కొడుకులిద్దరూ అనారోగ్యంతో గతంలో కాలం చేయడంతో ఇద్దరు కుమార్తెల వద్ద వీరరాఘవులు ఉండేవారు...పెనికేరు గ్రామంలో పెద్ద కుమార్తె మేక వీరలక్ష్మి తన తండ్రి ఆలన పాలన చూసుకునేవారు. ఈ క్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న వీరరాఘవులు ఈనెల 27 రాత్రి తుదిశ్వాస విడిచారు. దీంతో తలకొరివి పెట్టేందుకు కొడుకులు లేకపోవడంతో పద్ధతి ప్రకారం కన్నతండ్రి అంత్యక్రియలను పెద్ద కుమార్తె మేక వీరలక్ష్మి నిర్వహించింది. వీరరాఘవులు అంతిమయాత్రకు ముందు నడవడమే కాకుండా చితికి కొరివి కూడా పెట్టి కన్న తండ్రి రుణం తీర్చుకుంది..ఈ సంఘటన గ్రామస్తులను కలచివేసింది. అందరూ ఆమెకు తోడు నిలబడ్డారు..తండ్రికి ఏదైనా ఇచ్చినప్పుడు కాదు ఇలాంటివి చేసినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని, జీవితాన్ని ఇచ్చిన తండ్రికి ఇలా రుణం తీర్చుకోవడం పై అందరు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# జీజీహెచ్ వికేంద్రీకరణచేపట్టాలి



కాకినాడ **(అఖండ భూమి)**
కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై జిల్లా మంత్రి డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పౌర సంక్షేమ సంఘం కోరిం ది. ప్రభుత్వాసుపత్రి పని తీరును ప్రత్యక్షంగా సందర్శించాలన్నారు. కాంట్రాక్ట్ సిబ్బందికి సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదన్నారు.
ఓ పి చీటీ తీసుకోవడంప్రభుత్వ వైద్యుని సేవలు పొందడం గగన తరంగా వుందన్నారు. మెడికల్ టెస్టులు వివిధ పరీక్షలు బయట చేయిం చుకోవడం వలన రోగు ల జేబులు ఖాళీ అవు తున్నాయన్నారు. అదనపు బెడ్స్ ఏర్పాటు లేక ఒక మంచం మీద ముగ్గురు గర్భిణీలు వుండే దుస్థితి వుంద న్నారు. ఆసుపత్రి ఆవ రణ లోపల బయట సిబ్బంది కి చెందిన కార్లు రోగుల వెంట వచ్చే ద్విచక్ర వాహనాల పార్కింగ్ వలన అపరి శుభ్రత వాయుకాలు ష్యం ఎక్కువయ్యి మరింత అనారోగ్యం తాండవిస్తున్న దుస్థితి వుందన్నారు. వైద్యులు సిబ్బంది తక్కువ కావ డం వలన మెరుగైన వైద్యం లభించడం లేదన్నారు. ప్రయివేటు ఆసుపత్రులలో 300నుండి 500వరకు ఫీజులు పరీక్షల కోసం 2000రూపాయలు ఖర్చు అవుతున్న దుస్థితి వుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చినా అవే ఖర్చులు ఏర్పడుతున్న దుస్థితి వుందన్నారు. సకాలం లో సాధారణ వైద్యం లభించక అనారోగ్యాలు ఎక్కువవుతున్న అవస్త లు ఎక్కువయ్యాయ న్నారు. ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ నిర్వహణ దిష్టి బొమ్మ చందంగా వుందన్నారు. ఆసుపత్రి వెనుక పాత బస్ స్టాండ్ రోడ్ లో టి బి ఆసుపత్రి వద్ద వున్న ప్రభుత్వ స్థలం లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసి అదే రోడ్డు మీదుగా ఆసుపత్రి లోపలికి చేరే విధంగా వాకింగ్ ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఆసుపత్రి ఆవరణ ఆరోగ్యకరంగా వుండే అవకాశం ఉ ంటుందన్నా రు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విభజన జరిగి మూడు జిల్లాలు గా ఏర్పడినా ప్రభుత్వ ఆసుపత్రి వికేంద్రీకరణ జరగలేదన్నారు. ఫలి తంగా ప్రభుత్వ వైద్యం కాకినాడ జిల్లాప్రజలకు సమగ్రంగా దక్కడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రగతికి తగిన అజెండా ప్రకటించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు కోరారు. పి పి పి పద్ధతి ప్రవేశ పెట్టడం వలన కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక వూడి నట్టుగా కార్పొరేట్ శక్తు లకు ప్రభుత్వ ఆసుప త్రులు వశమై ప్రయివేటు రాజ్యం వ్రేళ్ళూను కుని మరింత దుష్పరి ణామాలు ఏర్పడే దుస్థితి అవతరిస్తుం దన్నారు.

# అభయ పత్రిక ఎడిటర్ వై ఎస్ ఆర్ మృతికి సంతాపం

కాకినాడ **(అఖండ భూమి)**



ప్రజాఐక్య కార్యాచరణ వేదిక గా అభయ పత్రి కను స్థాపించి పాత్రికే యునిగా యుక్త వయ స్సు నుండి సమాజాన్ని జాగృతం చేయాలన్న ఆసక్తితో పలుప్రముఖ పత్రికలలో ప్రావీణ్యం సంపాదించిన యల మంచిలి శ్రీనివాసరావు (వై ఎస్ ఆర్) మరణం తీవ్ర విచారకరమని పౌర సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది.దురదృష్టకరంగా రోడ్డు ప్రమాదానికి గురై స్వస్థత పొందుతు న్న కొద్ది రోజుల్లోనే తుది శ్వాస కోల్పోవడం ఆయన కుటుంబానికి తీరని లోటుగా పేర్కొ న్నారు. జిల్లా జర్నలిజం లో చిరస్మరణీయంగా వై ఎస్ ఆర్ గుర్తుండే రీతి గా అభయ పత్రిక తీర్చి దిద్దబడిందని ఆయన స్ఫూర్తిని వారి కుమారుడు కొనసాగించాలన్నా రు. పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు చింతపల్లి అజయ్ కుమార్ అంబటి రామ కృష్ణ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.

# కలెక్టర్ లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

అమలాపురం – **(అఖండ భూమి)**



తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు వెంకట రామమూర్తి పంతులు పితామహుడని జాయింట్ కలెక్టర్ కొనియాడారు. గురువారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ నిషాంతి గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ .. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడి కి చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు రామ్మూర్తి పితామహుడన్నారు. ఆయన తెలుగు భాషకు అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జయంతిని మాతృభాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోని తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు డి ఈ ఓ కమల కుమారి కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సికెల్ సెల్ ఎనీమియాను దూరం చేయాలి"

ఎస్. రాయవరం(**అఖండ భూమి**)

మండలంలో పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల ధర్మవరం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్:మెడికల్ క్యాంపియన్ లో భాగంగా డాక్టర్ :రామ్ నాయక్ ధర్మవరం జడ్పీ హైస్కూలు ను విజిట్ చేయడ%శీ% జరిగింది . ఈ విజిట్లో స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ 2047 నాటికి సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ లక్ష్యం లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం తో 0 నుండి 4 సంవత్సరాల వయసు ఉన్న గిరిజన మరియు మైదాన గ్రామీణ ప్రభావిత ప్రాంతాల్లో నివాసముంటున్న ఏడు కోట్ల మంది కి అవగాహన కల్పించటం , సార్వత్రిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని,అలాగే ఈ సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి వారసత్వం గా వచ్చిన ఎర్ర రక్తకణాల రుగ్మతల సమూహం అని ఇక్కడ రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపభూయిష్టంగా వుంటాయని, రక్తం లోని హిమోగ్లోబిన్ అన్ని అవయవాలకు ఆక్సిజన్ ను తీసుకువెళ్తుందని ఆ సమయంలో లోపభూయిష్ట జన్యువులు తో హిమోగ్లోబిన్ కొడవలి ( సికెల్ ) కణాలు ఆక్సిజన్ తీసుకెళ్లే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి చెప్పేరు. అలాగే సికిల్ సెల్ ఎనీమియా క్రమేపీ వివిధ అవయవాలకు వెళ్ళవలసిన ఆక్సిజన్ సరఫరా తగ్గటం వలన శరీరం లో గల ఏ కణజాలం నకు గాని ,ఏదైనా అవయవానికి గానీ నష్టం వాటిల్లవచ్చునని, సాధారణ రక్త కణం తో పోలిస్తే సికెల్ సెల్ ( కొడవలి కణం ) దృఢంగా ఉంటాయని ,తక్కువ జీవిత కాలం కల్గి వుంటాయని ఇవి రక్త కణంల పరిమాణం తగ్గటానికి దోహదం చేస్తాయని డాక్టర్ రామ్ నాయక్ చెప్పారు. హెల్త్ వెల్నెస్



సెంటర్ పర్యవేక్షకులు షేక్ అమీర్బాజిద్ మాట్లాడుతూ సికెల్ సెల్ ఎనిమియ వల్ల క్రమేపీ రక్త హీనత అనే తీవ్రమైన వ్యాధికి దారి తీస్తుందని ,ఇది తల్లిదండ్రుల లో ఒకరి నుండి ఎవరైనా లోపభూయిష్ట జన్యువులు పొందినప్పుడు అతను లేక ఆమె వ్యాధి యొక్క వాహకం గా మారవచ్చు.ఈ పరిస్థితిని సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి గా లక్షణాంశము గ పేర్కొంటారని ఈ వ్యాధి లక్షణాలు ముఖ్యంగా 1.రక్త కణాల సంఖ్య తగ్గటం..కళ్ళు పసుపు రంగులోకి మారడం .తీవ్రమైన ఒళ్ళు నొప్పులు మరియు కీళ్ల నోప్పులు .శ్వాస తీసుకోవటం లో ఇబ్బంది..ఆలసట . తరుచుగా వచ్చే అంటు వ్యాధులు..గర్భధారణ సమయంలో సమస్యలు..అవయవ నష్టం మొదలగు లక్షణాలు ఉంటాయని అలాగే మంచి పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుందని, సరిపడ నీరు త్రాగాలని, క్రమం తప్పకుండా డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని.అవగాహన కల్పించారు. వీరితో పాటు ఎం ఎల్ హెచ్ పి-ప్రమీల కుమారి , హెల్త్ సెక్రటరీ-దాలియమ్మ, 104 పైలెట్ ప్రసాదు, డిఇఓ కృష్ణం నాయుడు, ఆశ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, పార్వతి, గ్రామ పెద్దలు, పౌరులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులే నా బలం, బలగం.

## జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.





ఆలమూరు (**అఖండ భూమి**)

నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే జనసేన పార్టీకి, తనకు, అధినేత పవన్ కళ్యాణ్ కు బలం అని జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ప్రతి జన సైనికుడు ఒక సమర యోధుడు లాంటివారని ఆయన అన్నారు. మండల కేంద్రం ఆలమూరులోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో కీలక పాత్ర వహించిన వాలంటీర్లను ఆయన సత్కరించారు. 25,128 సభ్యత్వాలతో రాష్ట్రంలోనే కొత్తపేట నియోజకవర్గాన్ని మూడవ స్థానంలో నిలబెట్టిన వాలంటీర్ల కృషి అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా కాకముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ రెండవ తేదీన క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, నాయకులు జేపీ సలాది, గారపాటి త్రిమూర్తులు, కొత్తపల్లి నగేష్, పడాల అమ్మిరాజు, జాంపోలు నాగేశ్వరరావు, తమ్మన భాస్కరరావు, గుత్తుల నాగేశ్వరరావు,బావిశెట్టి తాతాజీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతంగానికి పండ్ల మొక్కల పంపిణీ సర్పంచ్

## "పొట్టిక భవాని"జి సి ఎస్ నేత "పోతురాజు"





కొయ్యూరు (**అఖండ భూమి**)

మండలంలోని డౌనూరు పంచాయతీ గుమ్మడివానిపాలెం గ్రామానికి చెందిన గిరి రైతాంగానికి పండ్ల తోటలు విస్తరణ పథకంలో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను స్థానిక సర్పంచ్ భవాని, జెసిఎస్ నేత పోతురాజుల చేతుల మీదిగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భవాని మాట్లాడుతూ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పండ్ల తోటల విస్తరణ పథకం గిరి రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. ఉద్యాన వాణిజ్య పంటలపై రైతాంగం ఆసక్తి కనబరుస్తూ ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ నూతన సాగులను చేపడితే అధిక దిగుబడులు ఆదాయాన్ని సాధించవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న పండ్ల మొక్కలను గిరి రైతాంగం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మండల ఉద్యాన శాఖ అధికారి కంట బాలకర్ణ మాట్లాడుతూ గుమ్మడివానిపాలెం గ్రామంలో 50 ఎకరాలలో పండ్ల తోటల విస్తరణ పథకం ద్వారా ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన 43 మంది రైతాంగానికి 1145 జీడి మామిడి మొక్కలు, 935 సపోటా పండ్ల మొక్కలు, 420 మామిడి, 440 సీతాఫలం మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పండ్ల తోటల సాగుకు ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని గిరి రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పాడేరు నియోజకవర్గ జెసిఎస్ బూత్ ఇన్చార్జ్ పొట్టిక పోతురాజు, రైతులు ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి క్షణంలో నిండు ప్రాణాలు కాపాడిన డాక్టర్. కారెం రవితేజ



అమలాపురం (**అఖండ భూమి**)

అమలాపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న దడాల సత్యవతికి వయసు (60) ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.చాలా హాస్పిటల్ తిప్పారు.కానీ ఎటు వంటి లాభంలేదని.అందరూ చేతులెత్తేశారు చివరిగా వైద్యం నిమిత్తం కోనసీమ కేర్ హాస్పిటల్ ని సంప్రదించారు.వెంటనే డాక్టర్ రవితేజ స్పందించి ఆమె కు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుండి తప్పించారు.ఇప్పుడు ఆమె పరిస్థితి కొంత మెరుగుపడిందని.ఈ సందర్భంగా ఆమె కుమారుడు దడాల వెంకటేశ్వరరావు,దళిత నాయకుడు గెద్దాడ బుద్ధరాజు, ధోనిపాటి విజయ మనోహర్ బంధువులందరూ కోనసీమ కేర్ హాస్పిటల్ డాక్టర్. రవితేజ కు కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీచైతన్య విద్యాసంస్థలలో తెలుగు భాషా దినోత్సవం.

యానం/తాళ్లరేవు(**అఖండ భూమి**)



శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎ.జి.యం యం.వి. సురేష్ ఆధ్వర్యంలో కాకినాడ రీజనల్ ఇంచార్జ్ పి.గోపీనాథ్ పరివేక్షణలో స్థానిక సుంకరపాలెం,యానాం శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి.వి విజయలక్ష్మి గిరిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకొని తెలుగు యొక్క ప్రాముఖ్యతను మరియు తెలుగు భాషా ప్రాచీన వైభవాన్ని విద్యార్థులకు మాతృభాష యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ తమ అమూల్యమైన సందేశాన్ని తెలియజేశారు. విద్యార్థిని-విద్యార్థులు ప్రదర్శించిన అష్ట దిగ్గజాలు ఎనిమిది మంది పండితుల సమక్షంలో శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానాన్ని భువన విజయం పేరుతో ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆంధ్ర మహాభారతాన్ని తెలుగులోకి అనువదించిన కవిత్రయం అనబడే నన్నయ,తిక్కన,ఎర్రన ఆధునిక కవులు అయినటువంటి శ్రీ శ్రీ సి. నారాయణరెడ్డి, దాసరది,గుర్రం జాషువా,వంటి వేషధారణలో తెలుగు భాషకు విశేష కృషి చేసిన ఈ కవులు అందరిని నేటితరం చిన్నారులకు పరిచయం చేసే భాగ్యం ఈ తెలుగు దినోత్సవం ద్వారా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పిల్లల్ని అద్భుతంగా తయారుచేసిన శ్రీ చైతన్య తెలుగు భాషా హెచ్.ఒ.డి జి ఎల్ ప్రసాద్,తెలుగు ఉపాధ్యాయులు బి.వర్మ,జి.రామకృష్ణ, ఆర్.శాంతి,జి.దేవి శకుంతల,డి స్వాతి,జయలక్ష్మి దేవిక కు పాఠశాల ప్రిన్సిపల్ డి.వి.వి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుంకరపాలెం డీన్ టి. వెంకటరత్నం,యానాం డీన్ ఎం శేషగిరిరావు, ఎ. ఒ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ లు ఉషారాణి,విజయలక్ష్మి, మరియు ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి కి కారణమైన శ్రీహరి హాస్పిటల్ పై ఖఠిన చర్యలు తీసుకోవాలి

## హాస్పిటల్ అనుమతులు రద్దుచేయాలి

### మృతుని కుటుంబానికి 25లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి

### ప్రజలు ప్రాణాలు తీస్తుంటే వైద్య ఆరోగ్య శాఖ డిఎం హెఓ ఏం చేస్తున్నారు మొద్దు నిద్ర పోతున్నారా

### సిపిఎం డిమాండ్

అమలాపురం (**అఖండ భూమి**)







మామిడికుదురు మండలం పెదపట్నం లంక గ్రామానికి చెందిన బి.కనకరాజు (53) అనారోగ్యంతో శ్రీహరి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వైద్యు ల నిర్లక్ష్యం వల్ల కనకరాజు మృతి చెందాడని నిన్నకుటుంబ సభ్యులు ఆరోపిస్తూ హాస్పటల్ మందు ఆందోళన చేపట్టడం జరిగిందని ఈ నేపథ్యంలో సి.పి.ఎం. జిల్లా కారెం వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ శ్రీహరి హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ గుర్తింపుని రద్దు చేయాలని మృతుల కుటుంబానికి శ్రీహరి హాస్పిటల్ యాజమాన్యం నుండి 25లక్షల రూపాయిలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ హాస్పిటల్స్ ఆగడాల రోజురోజు కి పెరుగు పోతున్నాయని దీని ని నియంత్రించాల్సినటువంటి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యంగా డిఎం అండ్ హెఓ విఫలంఅవుతున్నారనిఅన్నారు

ప్రధానంగా మన జిల్లాలో హాస్ప టల్ తనిఖీలు గానీ ప్రైవేట్ హాస్పిటల్ లో ఏంజరుగుతున్నాయి అనేటువంటి పరిశీలన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.

జిల్లా లో వైద్య ఆరోగ్య శాఖ పైవేట్ హస్పిటల్స్ నుండి మామూళ్ళు వసూళ్ళు చేయడంలో తలమొనకలై ప్రైవేటు హస్పిటల్స్ ఏం చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు

గతంలో కూడా ఇటువంటి ఆరోపణలు శ్రీహరి హాస్పిటల్ పై వచ్చాయని ఈ నేపథ్యంలో హాస్పటల్ గుర్తింపుని రద్దు చేయాలని కఠినమైన చర్యలు తీసుకోవాలని మృతికి కారణ మైనటువంటి వైద్యుడు పై చట్ట పరమైన చర్య తీసుకోవాలని మృతుని కుటుంబానికి నష్ట పరిహరం 25లక్షలరూపాయలు ఇప్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఆలమూరు తహశీల్దార్ గా ప్రకాష్ బాబు బాధ్యతలు



ఆలమూరు(**అఖండ భూమి**)

ఆలమూరు మండల తహశీల్దార్గా కె.జె.ప్రకాష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనరల్ బదిలీల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నుంచి ఆయన ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహశీల్దార్ డి.వి.ఎన్. అనిల్ కుమార్ అనపర్తికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# తెలుగు భాషకు వెలుగు గిడుగు-నాని రాజు



అమలాపురం **(అఖండ భూమి)**

అమలాపురంలో శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనం గా తెలుగు భాషా దినోత్సవం గిడుగు చిత్రపటానికి నివాళులు అర్పించారు.వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యాకరణ బంధాలలో చిక్కుకుని పండితులకు మాత్ర మే పరిమితమైన చదువును సామాన్య వర్గాలకు దగ్గర చేసి న గిడుగు అచ్చ తెలుగుచిచ్చర పిడుగని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు,అమలాపురం

మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్ర రాజు వెంకటరాజు నానిరాజు అన్నారు.గురువారం శ్రీ శ్రీ కళా వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యం లో స్థానిక సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగిన వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సభలో ముఖ్య అతిథిగా నాని రాజు విచ్చేసి ప్రసంగించారు. సభకు శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహ మూర్తి అధ్యక్షత వహించారు. నానిరాజు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త అందా లు సంతరించుకుందని , విశ్వ విద్యాలయాల్లో వాడుక భాష రాజ్యమేలుతోందని,అక్షరాస్యత పెరిగిందని అన్నారుఅతిప్రాచీన

భాషలో తెలుగుఒకటని,భారత దేశ ప్రభుత్వం తెలుగుతోపాటు సంస్కృతం తమిళం కన్నడ భాషలకు 2008లో ప్రాచీన భాషా ఇచ్చి గౌరవించిందని అన్నారు.సభకు ముందు గిడుగు చిత్రపటానికి నాని రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని తెలియచెప్పిన మహనీయుడు గిడుగు అని బి.వి.వి. సత్యనారాయణ అన్నారు.కార్యక్రమంలో కోప్పి శెట్టి నాగేశ్వరరావు,కడలి సత్య నారాయణ,మాకే బాలార్జున సత్యనారాయణపాల్గొన్నారు.

# తెలుగుభాషా దినోత్సవ జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు....



అమలాపురం **(అఖండ భూమి)**

అమలాపురంలోని స్థానిక శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలనందు తెలుగుభాషా దినోత్స జాతీయ క్రీడాదినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ప్రముఖకవి, సుప్రసిద్ధి రచయిత నల్లా నర సింహమూర్తి, కోనసీమజిల్లాలో పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వర్ధమాన క్రీడాకారులు మారే వీరేంద్ర పిల్లి వందన హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని కీర్తిస్తూ గీతాల్ని ఆలపించారు. ఉపన్యాసాల్ని, ఏకపాత్రాభిన యం,నాటకం వంటి ప్రక్రియల్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఆహ్లాదకరం గా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో భాగంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని దశబ్దాలుగా తెలుగు తల్లి సేవలో నిమగ్నమైన నల్లా నరసింహమూర్తి గొప్పతనాన్ని, సాహిత్యాభిలాషను,వారి అవిశ్రాంత కృషిని,పాండిత్యా న్ని కొనియాడుతూ డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా. శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపా ధ్యాయులు పి సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు.తద నంతరం జాతీయ క్రీడాదినోత్స వాన్ని పురస్కరించుకుని క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీ యస్థాయిలో అనేకపతకాలు సాధించి,యువక్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తూ కోనసీమ కీర్తిప్రతిష్ఠల్ని నలుదిశలా విస్త రింపజేస్తున్న మారే వీరేంద్ర పిల్లి వందన ను డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా. శ్రీరామ చంద్రమూర్తి,పి సుబ్రహ్మణ్యం ఘనంగా సత్కరించారు.

ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యవహారిభాషా పితామహులైన గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని తెలుగు భాషాదినోత్సవంగా జరుపు కుంటున్నామని, వ్యావహారి కాభాషోద్యమం ద్వారా తెలుగు భాషకు రామ్మూర్తి చేసిన సేవ చిరస్మరణీయమని పేర్కొన్నా రు.మన మాతృభాష అందించే వెలుగులోనే ఇతర భాషల్ని జ్ఞానాన్ని,పరిజ్ఞానాన్ని సంపూ ర్ణంగా అర్జించగలమని ప్రిన్సిపల్ అన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ పరసా భరత్ మాట్లాడు తూ సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడైన మేజర్ ద్యాన్ చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపు కుంటున్నామని, ద్యానచంద్ క్రీడాస్ఫూర్తి, దేశభక్తి తరతరాల కు ఆదర్శమని,హకీ క్రీడలో భారత్ ను ప్రపంచ ఛాంపియన్ గా నిలిపిన అత్యంత ప్రతిభ కల్గిన ఆటగాడు ద్యాన్చంద్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలలో ఖ్యాతి చాటాలి

## - జ్ఞాన భారతి సెక్రటరీ జోహార్ ఖాన్

## - ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ఇచ్ఛాపురం, **(అఖండ భూమి)**






విద్యార్థులు క్రీడల పై ఆసక్తి పెంచుకొని, క్రీడారంగంలో జ్ఞాన భారతి పాఠశాల ఖ్యాతి చాటాలని జ్ఞాన భారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జోహార్ ఖాన్ పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు గురువారం పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా భారతదేశానికి ఒలంపిక్స్ లో హాకీ క్రీడాంశంలో మూడు సార్లు స్వర్ణ పతకాలు సాధించిపెట్టిన లెజెండరీ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ..భారతదేశ క్రీడారంగ వైభవాన్ని వివరించారు. భారతదేశ క్రీడారంగంలో సువర్ణ అధ్యాయంగా మిగిలిన హకి క్రీడాకారుడు ధ్యాన్ చంద్ సాధించిన విజయాల గుర్చి మాట్లాడారు. భారతదేశానికి వన్నెతెస్తున్న క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. క్రీడారంగంలో జ్ఞాన భారతి విద్యార్థులు చూపిస్తున్న ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేశారు. క్రీడల్లో విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు అత్యుత్తమైన సౌకర్యాలను పాఠశాలలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఇటీవలే జాతీయ టైక్వాండో పోటీలలో బంగారు,వెండి పతకాలు సాధించిన విద్యార్థులను వేదికపై సన్మానించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా,డి.రాము లను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసింది. పాఠశాలల క్రీడాకారుల కోరిక మేరకు క్రీడా దినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ ,మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## రక్తదానం చేయండి ప్రేమదతలుగా నిలవండి

**టిడిపి నియోకవర్గ ఇంచార్జి**

**గూడూరి ఎరిక్షన్ బాబు**





యర్రగొండపాలెం**(అఖండ భూమి)**

రక్తదానం ప్రాణదానంతో సమానమని టిడిపి నియోకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. గురువారం ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రక్తదానంతో మరొకరి జీవితానికి వెలుగును నింపవచ్చని తెలిపారు. రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒకటేనన్నారు. అది కృత్రిమంగా తయారు చేసేది కాదన్నారు. రక్తదాతలు ముందుకు వచ్చి రక్తాన్ని దారం చేసినప్పుడే అది మరొకరి జీవితానికి ప్రాణదానంగా మారుతుందని చెప్పారు. అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని చెప్పారు. సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిప యువత ప్రతి ఒక్కరూ కూడా రక్తదానం చేయవచ్చని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ ముస్లిం యూత్ సొసైటి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ దేవర యదిద్యా, డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ సూర్య ప్రకాష్ నాయక్, ముస్లిం యూత్ సొసైటీ ఆధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, టిడిపి నాయకులు మంత్రూ నాయక్, చెవుల అంజయ్య, శనగా నారాయణరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీను, బోడా చెన్న వీరయ్య, షేక్ మస్తాన్ వలి,ఎస్పిపి చౌడయ్యతో పాటు సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మన వేపాడ - మన నేస్తంసంస్థ సభ్యులు.

వేపాడ **(అఖండ భూమి)**



మన వేపాడ- మన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తమ సేవా కార్యక్రమాలతో మానవత్వాన్ని చాటుకుంటున్నారటంలో ఎటువంటి సందేహం లేదు. ఇదివరకే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేదలకు అండగా నిలిచి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. వ్యాపార గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రంభ అప్పారావుకి వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ సభ్యులు 7వేల 500 రూపాయలను, అదేవిధంగా ఎద్దు చేసిన దాడిలో కాలు విరిగి గాయపడ్డ ఆదపరెడ్డి నారప్పకు వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను మన వేపాడ- మన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

కాకినాడ**(అఖండ భూమి)**







కలకత్తాలో మహిళ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసినందుకు నిరసనగా ముగ్గురు యువకులు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం నుండి కొలకత్తా లోని భద్రకాళీ అమ్మ వారి ఆలయం వరకు ఈయువకులు ఈ నెల 21 న విజయవాడలో ఈ పాదయాత్ర చేపట్టారు. అనంతపురానికి చెందిన ప్రదీప్ కుమార్, అన్నవరానికి చెందిన ఆకేటి సురిబాబు, హైదరాబాదుకు చెందిన దొంత రాధాకృష్ణ లు కలిసి ర్యాలీ నిర్వహించారు. వాళ్లకు మద్దతుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ స్టేట్ ప్రెసిడెంట్ నాళం ఆండాళ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి కాకినాడలో ఇంద్రపాలెం నుండి బాలజీచెరువు వరకు ర్యాలీలో వాసవి క్లబ్ సభ్యులతో పురం రజిని,నాళం కౌశిక్,బచ్చు సునీత, వాయుగుండ్ల సుజాత, మన్యం దుర్గ సుభద్ర,మన్యం గణేష్,సింగంశెట్టి నరేష్ సింగంశెట్టి జోసాల,కంతేటి లక్ష్మీనారాయణ,లక్ష్మి తదితరులు పాల్గొని మహిళలు కోసం మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించడం ఎంతో అవసరం మహిళలకు సరైన రక్షణ కల్పించాలని చట్టాల్లో మంచి మార్పులు తీసుకురావాలని మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి అని పేర్కొన్నారు.





# నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలు...

అనకాపల్లి **(అఖండ భూమి)**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ స్మాల్ అండ్ మీడియా పత్రికల అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు వీ ఎస్ జగన్మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస్ లు ఎన్నికైన సందర్బంగా వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు

# మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం.

## ప్రిన్సిపల్ కృష్ణ






కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా ఆగస్టు 29వ తేదీన జా టాప్తీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కృష్ణ గారు మాట్లాడుతూ క్రీడలు శరీర ధారుఢ్యంతో పాటు మానసిక ఉ ల్లాసాన్ని కూడా కలుగజేస్తాయన్నారు అలాగే వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి గారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందిస్తాయన్నారు ఫిసికల్ డైరెక్టర్ ఎల్ రమణమ్మ జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ బి కృష్ణ గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి మంగమ్మ, బి కుమారి, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ రాజబాబు, డాక్టర్ పుష్ప, డాక్టర్ శ్రీనివాస్, పి వెంకటరమణ, బి శేఖర్, భువనేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## రక్తదానం చేయండి ప్రేమదతలుగా నిలవండి

యర్రగొండపాలెం(**అఖండ భూమి**)
రక్తదానం ప్రాణదానంతో సమానమని టిడిపి నియోకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. గురువారం ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం










పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రక్తదానంతో మరొకరి జీవితానికి వెలుగును నింపవచ్చని తెలిపారు. రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒకటేనన్నారు. అది కృత్రిమంగా తయారు చేసేది కాదన్నారు. రక్తదాతలు ముందుకు వచ్చి రక్తాన్ని దారం చేసినప్పుడే అది మరొకరి జీవితానికి ప్రాణదానంగా మారుతుందని చెప్పారు. అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని చెప్పారు. సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిప యువత ప్రతి ఒక్కరూ కూడా రక్తదానం చేయవచ్చని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ ముస్లిం యూత్ సొసైటి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ దేవర యదిద్యా, డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ సూర్య ప్రకాష్ నాయక్, ముస్లిం యూత్ సొసైటీ ఆధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, టిడిపి నాయకులు మంత్రూ నాయక్, చెవుల అంజయ్య, శనగా నారాయణరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీను, బోడా చెన్న వీరయ్య, షేక్ మస్తాన్ వలి,ఎస్సైపి చౌదయ్యతో పాటు సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం.

యర్రగొండపాలెం,(**అఖండ భూమి**)
పట్టణంలో ఆపద వేళలో నిరుపేదలను ఆదుకుంటూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,ఆపన్న నేస్తంగా పేరుగాంచి పలు అవార్డులు పొందినముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.గురువారం నాడు యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు.గురువారం నాడు రక్తదాన కార్యక్రమం లో పాల్గొన్న రక్తదాతలను ఎరిక్షన్ బాబు అభినందించి మెమొంటోలను బహుకరించారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మరియు టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎం ఈ ఓ ఎంపీపీ యూపీ పాఠశాల సందర్శన...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, (**అఖండ భూమి**)
నర్సీపట్నంలో గల స్థానికంగా ఎంపీపీ యూపీ పాఠశాలను బుధవారం ఎంఈఓ అధికారికంగా సందర్శన జరిపినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల బాగోగులు, పాఠశాల నందు గల తరగతి గదులను, బాత్రూములను పరీక్షించడం వంటివి చేయడం గావించారన్నారు. అలాగే ముఖ్యంగా విద్యార్థుల విషయమై పిల్లలు చదువుకుంటున్న పాఠ్యాంశాలను గూర్చి పిల్లలతో మాట్లాడటం జరిగిందన్నారు. అలాగే పిల్లలు చదువుకొని రాసుకునే నోటుబుక్కులను తనిఖీ చేశారన్నారు. పాఠశాల నందు గల విద్యార్థుల పట్ల, పిల్లలకు బోధించు బోధన పట్ల, అలాగే పాఠశాల యందు గల సౌకర్యంల విషయమై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. అంటే కాకుండా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన బొమ్మలను తదితర వాటిని చూసి మెచ్చుకున్నారని అన్నారు. అలాగే పాఠశాల నందు గల మధ్యాహ్నం భోజన పథకం వండి పెడుతున్న వంట సిబ్బందితో మాట్లాడటం జరిగిందన్నారు. వీరితో ఈ మధ్యకాలంలో కోటవుట్ల మండలం కైలాస పట్నం స్కూలు విద్యార్థుల విషయమై జరిగిన విషయం గురించి ప్రస్తావన తెచ్చి వారితో మాట్లాడుతూ పిల్లలకు వండి పెట్టే పాత్రలు, ఆహార పదార్థాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేటట్లు చూడాలని వంట సిబ్బందితో మాటలు మాట్లాడటం జరిపారన్నారు. పిల్లల విషయం పట్ల ఎలా ఉండాలో తగు జాగ్రత్తలు సూచనలు ఈ సందర్భంగా వంట సిబ్బందికి ఇచ్చి ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.



# ఎనిమిది నెలలగా జీతాలకు నోచుకోని వెలుగు వివోఏలు

## వివో ఏల అధ్యక్షుడు కాళ్ల మల్లేష్ కార్యదర్శి పొట్టిక రమణబాబు

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)
వెలుగు వివో ఏలు గా మండలంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 8 నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని వివో ఏలు సంఘం అధ్యక్షుడు కాళ్ల మల్లేష్ కార్యదర్శి పోట్టిక రమణబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో వివోఏల యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాళ్ల మల్లేష్ సుమ్మర్ల సూరిబాబు మాట్లాడుతూ 8 నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులుకు గురవుతున్నామని ఈ విషయంలో అధికారులు, ప్రభుత్వం పట్టించుకోలేదని వారు అన్నారు కానీ ప్రభుత్వం నుండి వచ్చే ఆన్లైన్లో పనులన్నీ సకాలంలో చేయాలంటూ అధికారుల నుండి ఒత్తిడిలు వస్తున్నప్పటికీ జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న అధికారుల ఆదేశాల మేరకు పనులు పూర్తి చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి వివో ఏల కు రావలసిన జీతాలను వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో శాంతి కుమారి అమృత రూప మల్లేశ్వరి చంటి లోవ కుమారి జానకి తదితరులు పాల్గొన్నారు





# తెలుగు భాషను పరిరక్షించుకుందాం

**- జ్ఞాన భారతిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం**

**- తెలుగు ఉపాధ్యాయులను సన్మానించిన కార్యదర్శి జోహార్ ఖాన్**

(**అఖండ భూమి**)
పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలను జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి మరియు ముఖ్య కార్య నిర్వహణ అధికారి జోహార్ ఖాన్ అధ్యక్షతన ఈరోజు అత్యంత ఘనంగా నిర్వహించాము. ముందుగా తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. మాతృభాషపై మక్కువ ఉంటే ..ఇతర భాషలను ఎంతో సులువుగా నేర్చుకోగలమని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు రావి జయకృష్ణ మాట్లాడుతూ...తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు.తెలుగు భాషలో ఉన్న లాలిత్యం.. చైతన్యం కలిగించే అద్భుత పద సౌందర్యం గూర్చి వివరిస్తూ పలు పద్యాలను..గేయాలను ఆలపించారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.ట్రస్టీ వజ్రపు రమణమూర్తి మాట్లాడుతూ.. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు వ్యవహారిక భాష కోసం చేసిన సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా,హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..తెలుగు భాష విశిష్టతను ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథి రావి జయకృష్ణను, తెలుగు ఉపాధ్యాయులు పద్మిని,గీత,వనజ,లల్లి లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.



# కోల్‌కతాలో డాక్టర్ హత్యపై ఐ.పోలవరం లో నిరసనలు చేపట్టిన గ్రామ మహిళలు..

ఐ. పోలవరం (**అఖండ భూమి**)
కోల్‌కతాలో ఆర్జె మెడికల్ కళాశాల లో మహిళా డాక్టర్ దారుణ హత్యకు నిరసనగా ఐ.పోలవరం లో గ్రామ మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మిడ్ డే మీల్స్ ఉద్యోగి పులపకూర షారోన్, అంగన్వాడి టీచర్ గుర్రాల అనంతలక్ష్మి, గ్రామ మహిళ లావణ్య డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని, వైద్య నిపుణులకు, ముఖ్యంగా మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని







కోరారు. ఇలాంటి ఘటనలు ఇలాగే కొనసాగితే సురక్షితమైన వాతావరణంలో పనిచేయడం కష్టమవుతుంది అని గ్రామ మహిళలుతెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే దేశంలో వైద్యుల కొరత బాగా ఎక్కువైపోతుందని గ్రామస్తులు హెచ్చరించారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి పై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఐ. పోలవరం ప్రధాన రహదారిపై మానవహారం, ర్యాలీ చేపట్టారు. ఆసుపత్రి లో 36 గంటలు పనిచేసిన అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకి డ్యూటీ అయిన వెంటనే డాక్ రూమ్ సదుపాయం ఉంటే ఇలాంటి ఘటన జరిగి ఉండేది కాదని అన్నారు. సరైన భద్రత ప్రమాణాలు లేకపోవడం వలన ఇలాంటి ఘటన జరిగిందని డ్యూటీలో ఉన్న వైద్యురాళ్ళ కు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గుర్రాల అనంతలక్ష్మి, మిడ్ డే మీల్స్ సిబ్బంది పులుపుకూర షారోన్, అంగన్వాడి ఆయా రేవు సుహాసిని, లావణ్య, నీలిమ, కాశి సత్యవేణి, ఇందూ, డ్వాక్రా సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానం ఆధునీకరణకు రోటరీ క్లబ్ శంకుస్థాపన

ఇచ్చాపురం(**అఖండ భూమి**)
స్థానిక స్మశానం ఆధునికరణ పనులకు స్థానిక రోటరీ క్లబ్ సభ్యులు గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్మశానాన్ని అన్ని విధాలా ఆధునీకరణ చేసేందుకు ఒక ప్రాజెక్ట్ రూపంలో ఇచ్చాపురం రోటరీ క్లబ్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆధునీకరణ పనులకు రోటరీ క్లబ్ నిధులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రజనీకాంత్, రోటరీ క్లబ్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎక్సెలెన్స్ అవార్డు కు ఎంపిక ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..




ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
మండలంలో ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడో స్థానంలో నిలిచినందుకు రాయవరం ప్రజల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరియు
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గత విద్యా సంవత్సరంలో వివిధ క్రీడాంశాలలో పాఠశాల విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో చూపించిన ప్రతిభ ఆధారంగా అనకాపల్లి జిల్లాలో 5 ఉన్నత పాఠశాలలను స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 3 వ స్థానంలో నిలచినందుకుగాను జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం వెంకట లక్ష్మమ్మ నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెస్ సత్యనారాయణ కి,వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీను కి శాలువాతో సత్కరించి మెమెంటో మరియు సర్టిఫికెట్ను బహుకరించడమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయులను,విద్యార్థులను స్కూల్ కమిటీ చైర్మన్ ప్రసాద్ , సభ్యులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నేడు వన మహోత్సవ కార్యక్రమం.
## ఎంపీడీవో పట్నాయక్.



వేపాడ,**(అఖండ భూమి)**
మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయిడపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల 30నిమిషాలకు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు అంతా హాజరు కావాలని ఆయన సూచించారు.

# మోడల్ స్కూల్లో వైభవంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు



.వేపాడ,**(అఖండ భూమి)**
మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల మోడల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా పాటలు,పద్యాల పోటీలతో పాటుగా కథల పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఈశ్వరరావు ప్రోత్సకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలుగు భాష వారసత్వాన్ని పెంచే బాధ్యత విద్యార్థులపైనే ఉంది .
## కౌముది గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి.



వేపాడ,**(అఖండ భూమి)**
విద్యార్థులు తెలుగు భాష వారసత్వాన్ని పెంచేందుకు పాటుపడాలని కౌముది గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి తెలిపారు. పట్టణంలో గల కౌముది గ్లోబల్ పాఠశాలలో గురువారం ఉదయం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొని పలు రకాల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ తెలుగు భాషా కార్యక్రమం ద్వారా విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను గుర్తించడానికి,మాతృభాషపై గౌరవాన్ని, ప్రేమను పెంపొందించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలిచిందని ప్రిన్సిపాల్ అన్నారు. అలాగే విద్యార్థులు తెలుగు కవితలు, పాటలు,నాటికలు ప్రదర్శించి బాష పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం వంటి కార్యక్రమాలు మన పిల్లలకు వారి బాష పై గౌరవాన్ని పెంచుతాయన్నారు. తెలుగు భాషకు ఉన్న గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అలాగే తెలుగు భాష వారసత్వం అనేది ఒక అపారమైన సంపదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.










# జావాలిన్ త్రో విభాగంలో బంగారు సాధించిన అమ్రిన్ కు ఘన సన్మానం

- సన్మానించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య



భద్రాచలం,ఆగస్టు 29 (అఖండభూమి) భద్రాచలంలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో... హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో – జవాలిన్ త్రో విభాగంలో బంగారు పతకం సాధించిన భద్రాచలం వాసి అమ్రిన్ ను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పొదెం వీరయ్య సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మన భద్రాచలం వాసి హైదరాబాదులో జరిగినటువంటి కాంపిటీషన్లో మొదటి స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించటం చాలా సంతోషంగా,గర్వంగా ఉందని అమ్రిన్ ను ప్రశంసించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు మరియు కోచ్ గిరిప్రసాద్ ను కూడా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,భద్రాచలం పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె అలీమ్,మైనారిటీ సెల్ బాబాజీ,ఉస్మాన్, మస్తాన్,పాషా,మైరుదిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు కాంగ్రెస్ అగ్రస్థానం కల్పిస్తుంది

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



పినపాక,ఆగస్టు 29 (అఖండభూమి) ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని,ప్రతి రైతుకు రుణమాఫీ అందుతుందని కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు రామనాథం అన్నారు.మంగళవారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అన్నదాతలను గాలికి వదిలివేయడం వల్ల పట్టణాలకు కూలీలుగా వలస వెళ్లారన్నారు.ఈ విషయాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి విడతలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు.రైతుల రుణాలను మాఫీ చేసిన నిర్ణయం సాహసోపేతమైందని రైతు రుణమాఫీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రను తిరగరాశారని కొనియాడారు.ఏడు లక్షల కోట్ల మేర అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచి గత ప్రభుత్వం దిగిపోయినా మొక్కవోని సంకల్పంతో ప్రజలకు,ముఖ్యంగా రైతాంగానికి నాడు 2022 మే 6 న వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిందని ఏకకాలంలో 31 వేల కోట్లతో రైత రుణమాఫీ అమలు చేయడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు.కొంతమంది రైతులకు రుణమాఫీ జరగకపోవడానికి కారణాలు తెలుసుకోవడానికి వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక యాప్ ద్వారా సమాచారం సేకరించి ప్రతి రైతుకు రుణమాఫీ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.చల్లని రూపాయి నోటు లాంటి మాజీ బీఆర్ఎస్ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మరన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను బిఆర్ఎస్ చేస్తుందని ఆయన మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్నామన్నారు. గత ప్రభుత్వం ఏం చేసిందో ఏమి హామీలు ఇచ్చిందో ప్రజలందరూ గుర్తుంచుకున్నారన్నారు. కాబట్టి తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతి రైతుకు రుణమాఫీ అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు.

# మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ వారి జీవవైవిధ్య అభివృద్ధి మొక్కలు నాటే కార్యక్రమం



బూర్గంపహాడ్,ఆగస్టు 29(అఖండభూమి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల ఐటిసి ఎం.ఎస్.కె వారి సహకారంతో మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వారి సంయుక్త జీవ వైవిధ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చెరువు కట్టల మీద పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు మొక్కలు నాటే కార్యక్రమం తలపెట్టారు.బూర్గంపహాడ్ మండలం ఇరవండి గ్రామం క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఏడిఏ తాతరావు మట్లాడుతూ...మొక్కలు నాటటం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.ఎంపీడీవో జమాలారెడ్డి పాల్గొని మాట్లాడుతూ...మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని మనం పర్యావరణాన్ని రక్షించాలని మొక్క నాటడం చాలా మంచి కార్యక్రమం జీవవైవిధ్య అభివృద్ధి అనేది జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిసి ఎం. ఎస్.కె మేనేజర్ జయప్రకాష్ రామస్వామి గీత ఐటిసి మేనేజర్ చెంగల్ రావు ఎంపియు పి.ఎస్.హెచ్.ఎమ్ మరియు గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు మై రాడ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రాజెక్ట్ కో డైరెక్టర్ అజయ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి





బెల్లంపల్లి ఆగష్టు 29 (అఖండ భూమి):మంచిర్యాల జిల్లా తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఒక మామిడి తోటలో రహస్యంగా పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు 19100/-(పంతొమ్మిది వేల ఒక వంద) నగదు,8 సెల్ ఫోన్లు,7 బైక్ లు స్వాధీనపార్చుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధి బుగ్గ గుట్ట సమీపం లోని మామిడి తోటలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఎస్ఐ లచ్చన్న మరియు సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 8 మంది వ్యక్తులను మరియు 19,100/- రూపాయల నగదును,ఎనిమిది మొబైల్ ఫోన్లు,ఏడు బైక్ లు,పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది.

## నిందితుల వివరాలు

తొంగల వెంకటేష్,చింతల రాజేందర్,ఉపేందర్,ఎండి.హాకీమ్,ఎస్డి.ఉస్మాన్,ముచర్ల గట్టయ్య, నాగనవేణి. నరేష్, శ్రీనివాస్, పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, బైక్ లు,సెల్ ఫోన్లు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అప్పగించడం జరిగింది...

# వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో నకిలీ విలేఖరి పై ఫిర్యాదు

వెల్దుర్తి ఆగష్టు 29 (అకాండ భూమి) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు నకిలీ విలేఖరి హుసేనాలం పై సీనియర్ జర్నలిస్ట్ గురువారం ఫిర్యాదు చేశారు. నా పైనే వార్త రాస్తావా.. అంటూ నాన్న మాటలు మాట్లాడడమే కాకుండా కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.వెల్దుర్తి జర్నలిస్టులంతా.. వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై జి జి అశోక్ కు గురువారం ఫిర్యాదు. చేశారు. నకలి విలేఖరి, రిజిస్ట్రేషన్ చానల్స్ లేని వాటిపై, అర్హత లేని నకిలీ విలేకర్లపై తగు విచారణ జరిపి నకిలీ విలేఖరిగా కొనసాగుతున్నటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై జి అశోక్ తెలిపారు.

# ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) 7.వ మహాసభ విజయవంతం. చేయండి...





(అఖండ భూమి) జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 రెబ్బెన. ప్రగతిశీల మహిళా సంఘం ( పి.ఓ.డబ్ల్యు) జిల్లా 7.వ. మహాసభల సందర్భంగా గోలేటిలో లో వీ ఓ డబ్ల్యు జిల్లా మహాసభలను,గొలేటి సివిక్ కార్యాలయ ఆవరణలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా...ఏం. జ్యోతి ( పి.ఓ.డబ్ల్యు) ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ....... నేడు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మహిళల పైన అత్యాచారాలు అరాచకాలు విపరీతంగా జరుగుతున్నాయి. మహిళల రక్షణ కొరకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ప్రయోజనం లేకుండా పోతుంది. ప్రభుత్వాలు అక్రమ దారులకు అండదండలు అందిస్తున్నారు. ఎక్కువ శాతం దళిత గిరిజన, బడుగు, బలహీన, వర్గాల మహిళలపై వేధింపులు జరుగుతున్నాయి. పరిశ్రమల్లో పనిచేసే మహిళల పైన వేధింపులు జరుగుతున్నాయి. ప్రగతిశీల మహిళా సంఘం( పి.ఓ.డబ్ల్యు) మహిళలపై నిత్యం జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా అత్యాచారాలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా సమాన పనికి సమాన వేతనం కొరకు పోరాటాలు చేస్తుంది. కనుక ప్రగతిశీల మహిళా సంఘం( పి. ఓ. డబ్ల్యు) మరింత బలోపేతం చేయలని కోరారు. అనంతరం జిల్లా మహాసభ లో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సభలకు ముఖ్యవక్తగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,జిల్లా కార్యదర్శి ఎండి. చాంద్ పాషా పాల్గొని ప్రసంగించారు. జిల్లాకన్వీనర్ గా, భావన,(ఆసిఫాబాద్)జిల్లా కమిటీ నభ్యులుగా, నాగలక్ష్మి,(ఆసిఫాబాద్) సత్యశ్రీ,(కాగజ్ నగర్) తారబాయి (కాగజ్ నగర్) వోతుబాయి(కాగజ్ నగర్) లక్ష్మి (కాగజ్నగర్)పోసు(ఆసిఫాబాద్) సావిత్రి(ఆసిఫాబాద్)లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్,తదితర మండలాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్




భద్రాచలం,ఆగస్టు 29 (అఖండభూమి)భద్రాద్రి జిల్లా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వాజేడు మండలం ఇప్పగూడెంకు చెంది దినసరి కూలీగా పనిచేస్తున్న యువకుడిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున ప్రోత్సహించి జాతీయస్థాయిలో గెలుపొంది,అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం జిల్లా వాసులకు విధితమే.యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగే ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరిగే అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనాలంటే ప్రతి క్రీడాకారుడు 2,10,000/- రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజన బిడ్డ అయిన మోడెం వంశీ వెళ్లలేక చేతులెత్తేశాడు.ఈ విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగా మోడెం వంశీని ఎలాగైనా భారతదేశం తరుపున అంతర్జాతీయ స్థాయి పోటీలకు వంపాలని కంకణం కట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, భద్రాచలం పట్టణంలో మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి విరాళాలు సేకరించి పంపడం జరిగింది.ఆగష్టు 28న మాల్టా దేశంలో జరిగిన 66 కేజీల జూనియర్స్ విభాగంలో బెంచ్ ప్రెస్ 140 కేజీలు, స్క్వాట్స్ 280 కేజీలు, డెడ్ లిఫ్ట్ 242.5 కేజీలు టోటల్ గా 662.5 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో మాల్టా దేశంలో భారతదేశ త్రివర్ణ పతకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మోడెం వంశీ ఫోన్ ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించిన, ఐటీడీఏ పిఓ రాహుల్ భద్రాచలం ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం డాక్టర్స్ కి,తనకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# తలసేమియా సికెల్ సెల్ రాష్ట్రస్థాయి పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (అఖండ భూమి) : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి 3500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం, తల సేమియా వ్యాధి గురించిన అవగాహనను కల్పించినందుకు గాను తల సేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాదు వారు సెప్టెంబర్ 1 ఆదివారం రోజున తల సేమియా సికిల్ సెల్ రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదల్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు గురువారం తెలియజేశారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన రక్తదాతలకు,కళాశాలల యాజమాన్యాలకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా చిన్నారుల కోసం నిర్వహిస్తానని వారి ప్రాణాలను కాపాడడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

# బామ్ సెఫ్ 11 వ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయండి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (అకాండ భూమి) : బివిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో బామ్ సెఫ్ 11 వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను మంగళవారం విడుదల చేయించారు.ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతు సెప్టెంబర్ 1న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బామ్ సెఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో కరపత్రలను విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో ఈవీఎం లను రద్దు చేయాలనీ కొన్ని సంవత్సరాలుగా బామ్ సెఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామన్నారు. ఈవీఎం హ్యాకింగ్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయని నిరూపించారు. అందుకే ఈవీఎం లను రద్దు చేయాలని,ఓబీసీల కులాదారిత జన గణన వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేయడం ఆపాలని జాతీయ విద్యా విధానం 2020 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు.ఈ మహాసభలను విజయవంతం చేయాలనీ కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల బివియం బాద్యులు శివ కుమార్, శ్రవణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (అఖండ భూమి): 29 వ సారి రక్త దానం చేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గురువారం కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న 22 సంవత్సరాల యువకునికి అత్యవసరంగా ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం ఉండగా కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహం ను సంప్రదించగా సదశివనగర్ మండలం ధర్మరావుపేట పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణాకర్ రావు వెంటనే స్పందించి 29వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏంఇఓ యేసఫ్ కృష్ణాకర్ ను అభినందిస్తూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందు ఉండాలని , నేటి యువత మానవత్వంతో స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలపడం జరిగినది.రక్తదానం చేసిన కృష్ణాకర్ కు కామారెడ్డి జిల్లా రక్తదాతల ప్రతినిధి శ్రీధర్, శివకుమార్, ఉపాధ్యాయ బృందం నరేందర్, దయానంద్ స్వామి, అన్వర్, చిన్నయ్యలు, పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రాన్స్ పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి.




సూర్యాపేట. ఆగష్టు 29.(అఖండ బూమి): రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు కోసం సెప్టెంబర్ 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్నట్రాన్స్ పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సు ను విజయవంతం చెయ్యాలని తెలంగాణ పబ్లిక్ %d%ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యం. రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ల యూనియన్ కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశం యస్. యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ లారీ, ఆటో, ట్రాకర్, గూడ్స్,ట్యాంకర్ వంటి వాహనాలపై డ్రైవర్స్ గా వేలాది మంది పని చేస్తూన్నారని వారికి ఎలాంటి భద్రత లేదని, ప్రమాదాలు జరిగిన సమయాల్లో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకోని వచ్చిన చట్టాలు కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అలాంటి చట్టాలకు వ్యతిరేఖంగా ఐక్యంగా పోరాడాలని అన్నారు ఈ సమావేశం లో జిల్లా నాయకులు బి. డేవిడ్, కిషోర్ కుమార్, వెంకన్న, నరసింహరావు,ఆనంద్, సత్యం, పరుశరామ్, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు మీద శ్రద్ధ పెట్టాలి

-విద్యార్థులు పాఠశాల తర్వాత మైదానం బాట పట్టాలి..

-క్రీడ లు ద్వారానే ప్రపంచ స్థాయి గుర్తింపు....

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట,ఆగస్టు 29,(అఖండ బూమి): విద్యార్థులు చదువుకి మాత్రమే పరిమితం కాకుండా క్రీడలు మీద కూడా శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం(మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు )సందర్బంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా సంబరాలు కార్యక్రమాన్ని ధ్యాన్ చంద్ ఫొటో కి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నుండి రాగానే మైదానం బాట పట్టాలని, ఆటలతో శారీరకంగా , మానసికంగా ధ్రుడత్వం పొందవచ్చని కలెక్టర్ అన్నారు. క్రీడలు ద్వారానే దేశం సత్తా ప్రపంచానికి తెలియజేయవచ్చని ,క్రీడలలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విజేతలుగా రానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కానీ ప్రస్తుతం ఎవరు క్రీడలపై ఆసక్తి చూపటం లేదని, తల్లిదండ్రులు పాఠశాల స్థాయి లోనే తమ పిల్లల్ని సెలవు దినాలలో వారికి నచ్చిన క్రీడలలో ప్రావీణ్యం పొందేలాగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి. రామచంద్రరావు,డి. ఈ.ఓ. ఆశోక్,సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి, టి.యన్.జి.ఓ. కార్యదర్శి శ్యామ్,పి. ఈ. టి. లు,కలెక్టరేట్ ఉ ద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయండి

-ప్రభుత్వ, ప్రవేట్ సెక్టార్లలో లైంగిక వేధింపుల నివారణ బోర్డులు ప్రదర్శించండి

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, ఆగస్టు 29 (అఖండ బూమి) : సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చంటి పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక ఆహార పదార్థాలు అందించడంతోపాటు 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను కూడా గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో 100 రోజుల ప్రణాళిక అమలుపై సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 1663 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలకు పోషక పదార్థాలు అందించడంతోపాటు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చంటి పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తు, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 142 సంక్షేమ హాస్టళ్లు ఉన్నప్పటికీ చిల్డ్రన్ హెూమ్స్ ఎందుకు ఏర్పాటవుతున్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. తల్లిదండ్రులు ఉంటే పిల్లలు కచ్చితంగా తల్లిదండ్రుల దగ్గరే పెరగాలని.... ఆ బంధం ఆత్మీయత అద్వితీయమైనదని కలెక్టర్ స్పష్టం చేశారు. జువైనల్ జస్టిస్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ యాక్ట్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిబంధనల ప్రకారం జిల్లాలో ఉన్న 11 చిల్డ్రన్ హెూమ్ సెంటర్లను సిడిపిఓలు తప్పనిసరిగా ప్రతినెల తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. పిల్లలు ఉన్నప్పుడే సెంటర్లను తనిఖీ చేసి టాయిలెట్లు, పారిశుద్ధ్యం, ఆహార పదార్థాలు పంపిణీ, పిల్లల ఆరోగ్యం, నిధుల సేకరణ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన వాస్తవ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. తాను కూడ అన్ని కేంద్రాలను స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అనకాపల్లి తరహాలో జరగరాని సంఘటనలు జరిగితే సంబంధిత సిబ్బందిపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డోన్, నందికొట్కూరులలో పూర్తి అయిన అంగన్వాడి భవనాలను స్థానిక శాసనసభ్యులతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సిడిపిఓలను ఆదేశించారు. కొరతగా ఉన్న మరుగుదొడ్లను వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో బాల్యవివాహాల నిషేధిత కమిటీలను ఏర్పాటు చేసి బాల్యవివాహాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీల్లో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, అంగన్వాడీ కార్యకర్త, పాఠశాల హెడ్మాస్టర్, స్వయం సహాయక సంఘాల మహిళ తదితర సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సెక్టార్లలో సమాచార హక్కు చట్టం బోర్డు తరహాలోనే లైంగిక వేధింపుల నివారణ బోర్డు కూడా ప్రదర్శించాలన్నారు. మహిళను వేధించినా, దుర్భాషలాడిన, సైగలు చేసైనా, అసభ్యకరమైన సందేశాలు పంపినా సంబంధిత వ్యక్తులపై తీవ్ర కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రధానంగా మహిళల్లో రక్తహీనతను అధిగమించడం, మాతృ శిశు మరణాలను గణనీయంగా తగ్గించడం, పోషక ఆహారాల పంపిణీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాల్లో చురుకుగా విధులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో న్యూట్రిషన్ గార్డెన్ లను పెంచాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల సిడిపివోలు, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

-కొత్తపల్లి శివకుమార్ సీపీఐ (%వీూ%) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి




సూర్యాపేట, ఆగస్టు 29, (అఖండ బూమి) :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని అన్నారు మాసులైన్ పార్టీ నాయకులు ఈరోజు హాస్పిటల్ ను సందర్శించి అక్కడున్న సమస్యలను పేషంట్లను , హాస్పిటల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్ లో మందుల కొరత ఉన్నదని అదేవిధంగా కిడ్నీ ,గ్యాస్ట్రో ,గుండె న్యూరో డాక్టర్లు లేరని దీనితోపాటు ఎమ్మారై స్కాన్ సౌకర్యం 2 డి ఈ సి ఓ సౌకర్యం లేదని వివిధ పరీక్షలకు కావలసిన ఎక్విరిమెంట్స్ లేక అసంపూర్తిగా ఉన్నదని అదేవిధంగా అన్ని రకాల మందులు లేక డాక్టర్లు బయటికి రాస్తున్నారని అన్నారు ఇక్కడికి వచ్చే పేషెంట్ లందరూ పేదలని వీరికి బయట మందులు కొనే ఆర్థిక స్తోమత లేదని తెలిపారు కాబట్టి ప్రభుత్వం స్పందించి హాస్పిటల్ కి కావాల్సిన వైద్య సిబ్బందిని నియమించి వైద్య పరికరాలను సమకూర్చి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు అదేవిధంగా బయట ప్రైవేట్ హాస్పిటల్స్ పెట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు దీనిపై కలెక్టర్ గారు స్పందించి హాస్పటల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ ఉపాధ్యక్షురాలు సురం రేణుక మాస్ లైన్ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం మాస్ లైన్ డివిజన్ నాయకులు రామోజీ ,వాజిద్ పి డి ఎస్ యు నాయకులు బన్నీ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పద్మ రమణ కల్పన శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

# మాతృ శిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకురావాలి

–హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






నంద్యాల, ఆగస్టు 29 (అఖండ భూమి) : ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి మాతృ శిశు మరణాలు జరగకుండా వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో జిల్లా స్థాయి మేటర్నిటీ అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డా. పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీజ, డిఐఓ డా. ప్రసన్న, ఐసిడిఎస్ పిడి నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి గర్భిణీ స్త్రీపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరాయంగా వైద్య సేవలు అందించడంతోపాటు పోషక పదార్థాలు పంపిణీ చేసి మాతృశిశు మరణాల రేటును జీరో స్థాయికి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత మూడు నెలల కాలంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశుమరణాలు జరగడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు పునరావృత్తమైతే సంబంధిత అధికారులను ఉపేక్షించకుండా సర్వీస్ నుండి తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ నమోదైనప్పటినుండి నిరంతరాయంగా ఫాలో అప్ చేస్తూ వైద్య చికిత్సలు అందిస్తూ కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఏ హాస్పిటల్లో మరణం జరిగిన సంబంధిత హాస్పిటల్ సిబ్బంది సమావేశానికి కచ్చితంగా హాజరు కావాలన్నారు. రిఫరల్ హాస్పిటల్ కు పంపేటప్పుడు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి చికిత్సలు అందించారు? మరణం ఎలా సంభవించింది? సంబంధిత నివేదికలన్నీ డాక్టర్ల నుండి సేకరించడమే కాకుండా బంధువుల నుండి కూడా ఫీడ్బ్యాక్ తీసుకురావాలని రావాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. సమావేశానికి వచ్చే ముందు అన్ని అంశాలను విశ్లేషించుకోవాలన్నారు. జిల్లాలో స్త్రీశిశు సంక్షేమ శాఖ పనిచేస్తుందా, లేదా అని అన్ని అంశాలలో పనితీరు అస్తవ్యస్తంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీలకు సరైన పోషక పదార్థాలు పంపిణీ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన సిడిపిఓ, అంగన్వాడీ సూపర్వైజర్, కార్యకర్తలను సస్పెండ్ కు ఫైల్ సర్క్యులేట్ చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడిని ఆదేశించారు. 21 సంవత్సరాలకే నాలుగు డెలివరీలు అవుతున్న శ్రీ శిశు సంక్షేమ శాఖ కౌన్సిలింగ్ ఇవ్వకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైతే సరైన వైద్య చికిత్స కేంద్రానికి రెఫర్ చేయాలని ఆదేశిస్తూ ఫాలో అప్ చేయాలన్నారు. సర్వజన ఆస్పత్రి, డిసిహెచ్ఎస్ లకు ప్రమాద సంకేత లక్షణాలు ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలు వచ్చినప్పుడు వెంటనే తగు అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేధించండి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



నంద్యాల, ఆగస్టు 29 (అఖండ బూమి) : ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను నిర్ణీత కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిజిఆర్ఎస్, భూసేకరణ, రీ సర్వే, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులు, అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను సమర్పించాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని...రీసర్వే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించి పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు.

# క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలి.. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







నంద్యాల ఆగస్టు 29 (అఖండ భూమి) : ఆగస్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజని, ఆయన క్రీడలకు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ నేషనల్ స్పోర్ట్స్ డేని జరుపుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైతే ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం ఏర్పడుతుందన్నారు. జిల్లాలోని యువత జాతీయ క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొని అనేక పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. శరీరం దృడంగా వుండేందుకు ఏదైనా ఒక స్పోర్ట్స్ యాక్టివిటీలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఫిట్ ఇండియా మొబైల్ యాప్ ను, ఫిట్నెస్ అసెస్మెంట్ పరీక్షను క్రమం తప్పకుండా అనుసరించాలన్నారు. అంతకుముందు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన జట్లకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న వారికి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పథకాలు సాధించిన వారికి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ సెక్రటరీ పీడీలు, హెచ్ఎంలు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# తెలుగు భాష అభివృద్ధికి కృషి చేద్దాం

## జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు





కర్నూలు, ఆగస్టు, 29 (అఖండ భూమి) :తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా స్థాయి అధికారులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు మాట్లాడుతూ శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారు 1863వ సంవత్సరం ఆగస్టు 29వ తేదిన శ్రీకాకుళం జిల్లాలో జన్మించడం జరిగిందని, తెలుగు భాషకు చేసిన సేవలకు గుర్తుగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఆ రోజుల్లో తెలుగులో ఉన్న గద్య భాగం చాలా కఠినంగా ఉండేదని అటువంటి సమయంతో గిడుగు రామ్మూర్తి ఇతరలతో కలిసి ఉద్యమాలు నడిపి తెలుగును వ్యవహారిక భాషగా చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. తమిళనాడు, కర్ణాటకలో ప్రాంతాలలో ఎక్కువ శాతం తెలుగు వారు ఉండేవారన్నారు. ఒకప్పుడు హిందీ భాష తరువాత తెలుగు మాట్లాడే వారు ఎక్కువగా ఉండడం వల్ల తెలుగు భాష రెండవ స్థానంలో ఉండేదన్నారు. ఇతర భాషలతో పాటు తెలుగు భాషకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలుగు భాష చాలా మధురమైన భాష అని అందుకే వీటిలో ఎక్కువ శాతం రచనలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా గిరిజనులకు సంబంధించిన సవర భాషను కూడా గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు వ్యాకరణం వ్రాయడం జరిగిందన్నారు. అనంతరం టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కెవిఆర్ కళాశాల తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతీ దేవి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు అభ్యున్నతికి చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో భాగంగా టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కెవిఆర్ కళాశాల తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతీ దేవిని జిల్లా రెవెన్యూ అధికారి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా పర్యాటక అధికారి విజయ, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 వ తేదీన పత్తికొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, ఆగస్టు 29 (అఖండ భూమి) : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ నెల 31 వ తేదిన పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై జిల్లా అధికారులతో, ఆర్డీఓలు,, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఈ నెల 31 వ తేదిన పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొంటున్నారని తెలిపారు. 31 వ తేదీన ముఖ్యమంత్రి గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అనంతరం పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామంలో నిర్వహించే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, తదుపరి ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులతో సంభాషిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బందోబస్తు, కాన్వాయ్ ఏర్పాట్లపై ఎస్పీ గారితో సమీక్షించారు.. హెలిప్యాడ్, గ్రామంలో ప్రజావేదిక నిర్వహణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.. సభా ప్రాంగణం వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, జనరేటర్ లు ఏర్పాటు చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా చెట్లు నరికి వేయడం గాని, బ్యారికేడింగ్ ఏర్పాట్లు గాని, కార్పెట్ లు వేయడం లాంటివి చేయకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తాగునీరు, టాయ్లెట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిపిఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ లను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం వైద్య సిబ్బంది, అంబులెన్స్ ల ఏర్పాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తదితర ఏర్పాట్లు చూసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, కాన్వాయ్ ల్లో అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సభా వేదికపై సౌండ్ సిస్టమ్, ఎల్ ఈ డి స్క్రీన్లు,మీడియా గ్యాలరీ ఏర్పాటు, లైవ్ స్ట్రీమింగ్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వెంటనే ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునేందుకు కౌంటర్ లు ఏర్పాటు చేయాలని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు. ఇతర ఏర్పాట్లపై కూడా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.. తహసీల్దార్లు అందరు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను గురించి వివరించారు.. టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పీ బిందు మాధవ్, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, , ఆదోని ఆర్డీవో విశ్వనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# అలసత్వం వహించకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 29 (అఖండ భూమి) : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనలో భాగంగా అలసత్వం వహించకుండా ఏర్పాట్లను రేపటి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..ఈ నెల 31 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో పర్యటించనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. అనంతరం పత్తికొండ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి చేయవలసిన ఏర్పాట్ల పై అధికారులకి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న హెలిప్యాడ్ పనులను,బ్యారికేడింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.. హెలిప్యాడ్ కో ఆర్డినేట్ పాయింట్స్ ను డిఆర్ఓ కి పంపించాలని ఆదోని ఆర్డిఓ ని కలెక్టర్ ఆదేశించారు.. బయో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని గ్రౌండ్ వాటర్ డిడి ని కలెక్టర్ ఆదేశించారు. స్టేజ్ మీద ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్టేజ్ మీద జరగనున్న మినిట్ టు మినిట్ ప్రోగ్రాం వివరాలను సిద్ధం చేయాలని పత్తికొండ ఆర్డీఓ ను కలెక్టర్ ఆదేశించారు.. సభా ప్రాంగణం వద్ద స్టేజ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎల్ ఈ డి స్క్రీన్ లు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు? అనుకొని పరిస్థితులలో వర్షం పడితే ఏ విధమైన ఏర్పాట్లు చేస్తున్నారు? గ్రీన్ రూమ్ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే వివరాలను సంబంధిత వారిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రీవెన్స్ కౌంటర్, మీడియా గ్యాలరీ, సేఫ్ హౌస్, గ్రీన్ రూమ్ ఎక్కడ ఏర్పాటు చేయాలనుకుంటున్నారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం పత్తికొండ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి చేయవలసిన ఏర్పాట్ల పై అధికారులకి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా వారి వారి శాఖల్లో జరుగుతున్న పనుల వివరాలు, పెండింగ్ లో పనుల వివరాలు నివేదిక రూపంలో రేపటి లోపు సిద్ధం చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెలిప్యాడ్ వద్ద వాల్ లేని చోట బ్యారికేడింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ముందుగా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటించనున్న సందర్భంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, ఆదోని ఆర్డీవో విశ్వనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వెల్దుర్తి నకిలీ విలేఖరి చరిత్ర 2

## -మొరటోనికి మొగిలి పువ్వు .. అంతా నా ఇష్టం.. చట్టం నాకే చుట్టం..

## -వీరంగం సృష్టించిన ఓ నకిలీ విలేఖరి.. వెల్దుర్తి జర్నలిస్టుల పై మూర్ఖపు వాదన..

## -ఓ నకిలీ విలేకరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



వెల్దుర్తి ఆగస్టు 29 (అఖండ భూమి) : వెల్దుర్తి మండల కేంద్రంలో నకిలీ విలేకర్ల హల్చల్ సృష్టిస్తున్నారు.. నన్నెవడు ప్రశ్నించేది, అంత నా ఇష్టం, నన్ను ఎవడు ఆపేది అంటూ.. వెల్దుర్తి జర్నలిస్టులపై మూర?త్వంగా వ్యవహరించిన తీరు గురువారం ఎంపీడీవో ఆఫీస్ లో వెలుగు చూసింది. దీంతో నకిలీ విలేకర్ పై జర్నలిస్టులంతా ఫిర్యాదు చేశారు. ఓ మూర?పు యూట్యూబర్ వ్యవహరించిన తీరు అద్దం పట్టినట్లుగా ఉంది. ప్రస్తుతానికి pm7 ఛానల్ నిర్వాహకుడు. అసలు చదువు ఉందా లేదా..? అన్న అనుమానాలు లేకపోలేదు. కానీ యూట్యూబ్ లో pm7టీవీ తెలుగు న్యూస్ ఛానల్ పేరు మీద పేరు నమోదు చేసుకున్నాడు. ఇతనికి విలేకరిని చెప్పుకునే అర్హత లేదు. ఎందుకంటే ఇది రిజిస్టర్ ఛానల్ కాదు. ఇతను కేవలం యూట్యూబర్ మాత్రమే. యూట్యూబర్లు విలేఖరి అని చెప్పుకునే అర్హత లేదు. కానీ ఇందుకు విరుద్ధంగా వీరు విలేకరులుగా చలామణి అవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో హల్ చల్ చేస్తున్నారు. అధికారులను బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నట్టు సమాచారం. ఇంకోనకిలి విలేరిపై దురుసుగా ప్రవర్తించి జర్నలిస్టులపై దుర్భాషలాడి కులం పేరు దూషించినట్లు జర్నలిస్టులంతా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# - కేజీబీవీ కళాశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా.....

శంఖవరం

మండల కేంద్రమైన శంఖవరంలో సమగ్ర శిక్ష నిధులు రూ. కోటి మూడు లక్షల రూపాయల తో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ కళాశాల నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల పట్ల అశ్రద్ధగా ఉండొద్దని, పిల్లలకు ఎటువంటి సంఘటన జరిగిన ఎవరని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా హెచ్చరించారు. ప్రతి విద్యార్థినులు తమ సొంత పిల్లల్లాగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో జరిగిన అటువంటి సంఘటన జరగకుండా చూడవలసిన బాధ్యత పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయురాలు మీద ఉందని అని తెలిపారు. వచ్చే ఏడాది ఉత్తీర్ణ శాతం పెంచాలని, అలాగే రెండో స్థానంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలను ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆమె అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, కళాశాల లను దత్తత తీసుకోవడంతో పాటు శంఖవరం ని కూడా దత్తత తీసుకొని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.బాలికల అక్షరాస్య శాతాన్ని పెంచేందు కే ప్రభుత్వం కేజీబీవీలను ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని ఉన్న శిఖరాలఅధిరోహించాలని ఆమె సూచించారు. విద్యార్థుల విద్యకు ఎటువంటి ఆటంకం కలగకుండా కావలసిన సౌకర్యాలు అన్నిటిని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పర్వత సుబ్బారావు, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పర్వత చిట్టిబాబు, స్వర్గీయ తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ వరుపుల రాజా ఆశయాలతో అన్ని రకాల అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. శంఖవరంలో గతంలో 30 పడకల ఆసుపత్రి ఉండేదని, ఇప్పుడు ఆస్పత్రి చూస్తుంటే బాధేస్తుందని, మరల ఆసుపత్రి పూర్వవైభానికి తీసుకువచ్చే విధంగా మా సోదరి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో సుమారు 30 గ్రామాల నుంచి వైద్య సేవ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని, దీని దృష్టిలో ఉంచుకొని మరల పూర్వం వైభవం తీసుకురావాలని ఆయన కోరారు.ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. అనంతరం ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజాకు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ కు, బాలికల అభివృద్ధి శాఖ అధికారిని (జి సి డి ఓ) పి ఉమా మహేశ్వరిని కస్తూర్బా గాంధీ విద్యాలయం కళాశాల ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.బాలమణి కుమారి, సిఆర్పి రాజు బాబు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.